ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro ఆంప్రో వారి చిట్టిచిట్టి
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

రు. 1,116/-లు బహుమానం
శుక్ల కేరళ హస్త సాముద్రిక జ్యోతిషుని అడ్రసు కావలెను. తెలిసినవారు దిగువ అడ్రసుకు తెలియపరచ గోర్తాను.
వి. రాఘవయ్య,
C/o. దుర్గా రైస్ మిల్లు, ఫోన్ నెం. 125
గంగానమ్మపేట, తెనాలి-1,
గుంటూరు జిల్లా — ఆంధ్రప్రదేశ్.

122588

సంపుటి 13 :: సంచిక 85 | విజయవాడ, సెప్టెంబరు 25, 1972 సోమవారం | 6 పేజీలు :: 18 పైసలు (Inclusive of Excise Duty)

ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం సమస్య

ప్రస్తుత సమావేశంలోనే పరిశీలనకు జనరల్ అసెంబ్లీ సమ్మతి

న్యూయార్క్, సెప్టెంబర్ 24 —

సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్యను గురించి ప్రస్తుత సమావేశంలోనే చర్చించడానికి జనరల్ అసెంబ్లీ నిన్న అంగీకరించింది.

ఈ విషయమై చర్చగాని, ఓటింగ్‌గాని జరగకుండానే దాన్ని జనరల్ అసెంబ్లీ అంగీకరించింది.

బంగ్లాదేశ్‌కు సమితిలో సభ్యత్వం ఇవ్వాలన్న అంశాన్ని జనరల్ అసెంబ్లీ అజెండాలో చేర్చాలన్న యుగోస్లావియా ప్రతిపాదనను జనరల్ అసెంబ్లీ ఎట్టి ప్రతిఘటన లేకుండా ఆమోదించింది.

అయితే ఆ తర్వాత జరిగిన ప్రసంగంలో కొన్ని దేశాలు ఈ సమస్యపై తమ తమ దేశాల వైఖరులను వ్యక్తం చేశాయి.

అయితే ఈ అంశాన్ని జనరల్ అసెంబ్లీ ఎప్పుడు చర్చకు తీసుకొననున్నదీ ఇంకా తెలియరాలేదు. బహుశా వచ్చే నెలాఖరులో ఈ సమస్యపై చర్చ జరగవచ్చు.

చైనా, పాకిస్తాన్, అల్బేనియాల వ్యతిరేకత

సమితిలో బంగ్లాదేశ్ చేరిక సమస్య పరిశీలనను పాకిస్తాన్, చైనా, అల్బేనియా దేశాల ప్రతినిధులు తమ వ్యతిరేకతను తెలియజేశాయి.

టర్కీ, ఇరాన్‌ల వైఖరి

సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం సమస్య పరిశీలించడానికి ముందు సమితి తీర్మానాలకు అనుగుణంగా తమ మధ్య గల విభేదాలను పరిష్కరించుకొనడానికి ఆయా దేశాలకు కొంత అవకాశం ఇవ్వాలని టర్కీ, ఇరాన్, సైప్రస్‌లు సూచించాయి.

భద్రతామండలి సమావేశంలో బంగ్లాదేశ్ దరఖాస్తును బలపరచిన బెల్జియం, నిన్న జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ ఈ సమస్య పరిశీలనకు ఇది తగిన సమయం కాదని వాదించింది.

జనరల్ అసెంబ్లీలో ఈ సమస్యను చర్చించడం ఉపఖండంలో కొంత సామరస్యాలకు అడుగుపడుతున్న కృషికి అంతరాయం కలుగగలదని బెల్జియం హెచ్చరించింది.

యుగోస్లావియా, రష్యాల అభ్యర్థన

బంగ్లాదేశ్‌ను వెంటనే సమితిలో చేర్చుకొనాలని యుగోస్లావియా, సోవియట్ యూనియన్, మలేసియాలు గట్టిగా వాదించాయి. బంగ్లాదేశ్‌ను ఈ సారికే సమితిలోని మూడింట రెండు దేశాలు గుర్తించాయని మలేసియా పేర్కొన్నది.

చైనా ప్రతినిధి వితండవాదం

ప్రస్తుత పరిస్థితులలో బంగ్లాదేశ్‌ను సమితిలో చేర్చుకొనడానికి చైనా ఆమోదించజాలదని చైనా ప్రతినిధి హువాంగ్ హువా వాదించాడు. ఉపఖండంలో పరిస్థితిపై జనరల్ అసెంబ్లీ, భద్రతా మండలి తీర్మానాలు చేసి తొమ్మిది నెలలు గడచినా, వాటిని ఇప్పటివరకు అమలు జరుపలేదని ఆయనన్నారు. ఈపరిస్థితులలో బంగ్లాదేశ్ సమితిలో సభ్యత్వానికి అర్హురాలు కాదని చైనా ప్రతినిధి చెప్పారు.

సమితి సభ్యులైనా బంగ్లాదేశ్ తన బాధ్యతలను నెరవేర్చగలదని ఎలా చెప్పగలరు అని ఆయన ప్రశ్నించారు.

ఇండో-పాకిస్తాన్ యుద్ధాన్ని సోవియట్ యూనియన్ కావాలనే రెచ్చగొట్టినదని హువాంగ్ హువా ఆరోపించారు.

ఎట్టి పరతులు లేకుండా పంచ్రతింపులు జరపడం ద్వారా రెండు దేశాల మధ్య వివాదాలను పరిష్కరించుకొనాలని ప్రెసిడెంటు భుట్టో చొరవ తీసుకొన్నారని ఆయన అన్నారు.

ఇండియాపై ఆరోపణ

బంగ్లాదేశ్ అధికారులతో లాలూచీపడి ఇండియా తన సేనలను ఇప్పటివరకు ఉపసంహరించుకొనలేదని, 90 వేలమంది

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ వి. వి. గిరి విదేశ పర్యటన ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24 — ఇథియోపియా, టాంజానియా, జాంబియాల పర్యటనకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి మధ్యాహ్నం ఇక్కడినుంచి బయలుదేరి అడిస్ అబాబా వెళ్ళారు.

రాష్ట్రపతి శ్రీ గిరికి విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి శ్రీ జి.ఎస్. పాఠక్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కేంద్ర మంత్రులు, రిటైర్డ్ మేజర్ ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతి శ్రీ గిరికంటె ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొద్దిసేపు ముందుగా విమానాశ్రయానికి వచ్చారు.

రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పడానికి వచ్చినవారిలో ఇథియోపియా, టాంజానియా, జాంబియాల దౌత్య ప్రతినిధులు కూడా వున్నారు.

రాష్ట్రపతి ఎయిర్ ఇండియా బోయింగ్-707 లో బయలుదేరారు. ఈ విమానం నేటి మధ్యాహ్నం 12.40 గంటలకు అడిస్ అబాబా బయలుదేరింది.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితోపాటు కేంద్ర సహాయ కార్య మంత్రి శ్రీ డి. ఆర్. కవాన్ కూడా ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

మైసూరు లాటరీలో విజయవాడ టికెట్‌కు ప్రథమ బహుమతి

బెంగుళూరు, సెప్టెంబరు 24 — మైసూరు ప్రభుత్వం 41 వ లాటరీ ఫలితాలలో ప్రథమ బహుమతులలో ఒకటి విజయవాడలో అమ్మిన టికెట్టుకు లభించింది. ఆ టికెట్టు నంబరు ఎన్. బి-1107628.

మెట్ట భూములలో అధికోత్పత్తి విధానం

వ్యవసాయ శాస్త్రవేత్తలచే తయారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 —

వ్యవసాయ రంగంలో మరొక విప్లవం- ఈసారి మెట్ట వ్యవసాయంలో రూపుదిద్దుకుంటున్నది.

దేశంలో 42 శాతం ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే అయిదు కోట్ల హెక్టార్ల మెట్టభూములలో అధికోత్పత్తి సాధించడానికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు మెట్ట వ్యవసాయం సాంకేతిక విధానాన్ని రూపొందిస్తున్నారు.

మెట్ట పంటలలో అధికోత్పత్తికి పదిసంవత్సరాల కంటె ఈనాడు మంచి అవకాశాలున్నాయని వీరు అంటున్నారు.

నమ్మకంలేని వర్షాలు, అతిత్వరగా ఎండిపోవడం, నీటి పారుదల సౌకర్యాలు లేకపోవడంవంటి లక్షణాలతో వుండే మెట్ట వ్యవసాయానికి పూర్తిగా వరుణదేవుని కరుణాకటాక్షం- ఆధారపడవలసిందే.

అంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో హెక్టారుకు 40 క్వింటాల్స్ ధాన్యం పండితే మెట్ట భూమిలో నాలుగు క్వింటాల్స్ మాత్రం పండుతుంది. రైతుల ఆదాయంలో వున్న ఈ వివరీతమైన వ్యత్యాసం ప్రభుత్వానికీ, ప్రజలకు అందోళన కలిగిస్తున్నది.

ప్రభుత్వం నాల్గవ ప్రణాళికలో మెట్ట వ్యవసాయానికి ప్రాధాన్యమిచ్చి ఈ ఆందోళనకు ఒక కార్యరూపమిచ్చాయి.

కెనడా, ఇండియా సమష్టి నాయకత్వాన 1970 లో ఒక కార్యక్రమం ప్రారంభించారు. మెట్ట వ్యవసాయంలో విప్లవం తెచ్చి, రైతుల ఆదాయాలను సమంచేసే పథకాన్ని కేంద్రం అధ్వర్యాన 20 కోట్ల వ్యయంతో ప్రారంభిస్తున్నారు.

మహిళలచే మంత్రికారు ఘెరావ్

రాజంపేట సమితిలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబర్ 24 — రాజంపేట ఎంపీయపీ సమితిలోని సింగారెడ్డిపల్లి వద్ద నిన్న సుమారు వంద మంది స్త్రీలు, భాళీకుండలతో రాష్ట్ర మీడియం ఇరిగేషన్ మంత్రి కారును చుట్టుముట్టారు. గత ఎనిమిది నెలలుగా తమకు మంచినీరు దొరకడం లేదని మంచినీటి సప్లయి చేయవలసిందని వారు కోరారు.

మంచినీటి సప్లయి ఏర్పాటు చేయవలసిందని కలెక్టరును తక్షణం కోరతానని, చేనేత కార్మికులకు అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామని మంత్రి హామీయిచ్చిన తరువాత, మంత్రి కారును రాజంపేట పోనిచ్చారు.

టోక్యో, సెప్టెంబర్ 24 — 40 మంది ప్రయాణీకులతోవున్న ఒక బస్సు 50 మీటర్ల లోతు లోయలో పడిపోగా 11 మంది మరణించారని, పదిమందికి గాయాలు తగిలినవని తెలుస్తున్నది.

బొంబాయి వద్ద విమాన ప్రమాదం

జపాన్ విమానానికి తీవ్రమైన నష్టం

బొంబాయి, సెప్టెంబర్ 24 — 108మంది ప్రయాణీకులతో, 14 మంది సిబ్బందితో లండన్‌నుంచి బొంబాయి మీదుగా టోక్యో వెడుతున్న జపాన్ విమానం ఒకటి నేటి తెల్లవారుజామున పొరపాటున కాంట్రాక్ట్ విమానాశ్రయానికి బదులు జూహూ విమానాశ్రయంలో దిగిన సందర్భంలో పూర్తిగా దెబ్బతిన్నది.

విమానం నాలుగు ఇంజన్లు ధ్వంసమయినాయి.

ప్రయాణీకులు తటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకొన్నారు.

నలుగురు స్త్రీలతో సహా తొమ్మిది మంది ప్రయాణీకులకు స్వల్పంగా గాయాలు తగిలినట్టు. అందులో ఒకరిని సమీపంలోని

(మిగతా 3 వ కాలంలో)

ఆర్.టి.సి.కి హైదరాబాద్ విద్యార్థుల అల్టిమేటం

చార్జీలను తగ్గించకపోతే తీవ్రమైన పరిణామాలకుబాధ్యతవహించాలని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 24 —

హెచ్చించిన బస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేని పక్షంలో విద్యార్థుల ఆందోళన పరిణామాలకు రవాణా సంస్థ బాధ్యత వహించాలని విద్యార్థులు అల్టిమేటమ్ ఇచ్చారు. బస్ చార్జీల హెచ్చింపుకు వ్యతిరేకంగా ఆందోళన జరపాలని జనసంఘ్ కూడా నిర్ణయించింది.

విద్యార్థుల కార్యావరణ సమితి సంయుక్త మండలి నాయకులు నేడిక్కడ విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో ఈ అల్టిమేటమ్ ఇచ్చారు.

ఈ ప్రకటనపై కార్యావరణ సమితి అధ్యక్షులు శ్రీ సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ప్రకాశ్, ఉపాధ్యక్షులు : శ్రీ అశోక్ కుమార్ సంతకాలు చేశారు.

ప్రభుత్వ విద్యాసంస్థలలోని కొంత మంది విద్యార్థులే కాకుండా మరి పెక్కుమంది కన్సెషన్ పాస్‌లు లేకుండానే బస్సులలో ప్రయాణం చేస్తున్నారని వీరు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల బస్‌చార్జీల హెచ్చింపు వల్ల నలుగురు విద్యార్థులే కాకుండా, సమాజంలోని మిగిలినవారు కూడా ఇబ్బందులకు గురి అవుతున్నారని వివరించారు.

జనసంఘం నిర్ణయం

బస్ చార్జీల హెచ్చింపుకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించాలని హైదరాబాద్ నగర జనసంఘ్ పార్టీ నిర్ణయించింది.

పార్టీ సభ్యులు సెప్టెంబర్ 26 వ తేదీ నగరంలోని బస్‌స్టాపులవద్ద బైఠాయింపు సమ్మె జరిపి, బస్సుల రాకపోకలకు అంతరాయం కల్పిస్తారు.

రష్యానుంచి 120 గొర్రెలు 29 వ తేదీన విమానంలో మద్రాసు వచ్చాయి.

హీరమండలం పట్టణంలో రెండు మీటర్లలోతున నీరు

శ్రీకాకుళం జిల్లాలో 20 గ్రామాలకు వరద

హైదరాబాద్, సెప్టెంబర్ 24 —

ఇటీవలి తుఫాను మూలంగా శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నదికి వరదలు రావడంతో శ్రీకాకుళం, హీరమండలం తాలూకాలోని దాదాపు 20 గ్రామాలు నీట మునిగిపోయాయని రాష్ట్ర హోం మంత్రికి నేడు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

హీరమండలం పట్టణంలో రెండుమీటర్ల లోతు నీరు ప్రవహిస్తున్నది. చుట్టుపట్ట గ్రామాలు మూడు మీటర్లకు పైగా లోతు నీటిలో మునిగిపోయాయి.

నిన్న విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించిన రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ భగవాన్‌దాస్‌తో తాను మాట్లాడానని హోం మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు చెప్పారు.

తుఫాను బాధితుల సహాయార్థం శ్రీదాస్ ఇప్పటికే అయిదు లక్షల రూపాయలు మంజూరు చేశారు. జలమయమయిన ప్రాంతాల వారికి సహాయకార్యక్రమాలు వెంటనే చేపట్టవలసినదని ఆదేశాలిచ్చినట్టు ఆయన చెప్పారు.

ఆహారం, మందులు సరఫరాలకు లైఫ్ బోట్లు, పడవలు ఇవ్వవలసిందిగా పశ్చిమ నౌకాదళం అధికారులను కోరడం జరిగింది. ఇందునిమిత్తం నౌకాదళం, అధికారులు ఎనిమిది పడవలను అందచేశారని తెలుస్తున్నది.

ఇండో-పాక్ కమాండర్ల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24 — జమ్మూ-కాశ్మీర్‌లో వాస్తవాధినరేఖ గుర్తింపు పనియందు ఇండియా, పాకిస్తాన్ సీనియర్ సైనిక కమాండర్లు నేడు సుచేతోపుర్ వద్ద సమావేశమయ్యారు.

వారి సమావేశం దాదాపు అయిదు గంటలసేపు జరిగింది.

రేపు తిరిగి సమావేశం కాగలరు.

పోలీసు నాయక్‌చే ఇన్‌స్పెక్టరు కాల్చివేత

కలకత్తా, సెప్టెంబర్ 24—రూల్ బీహార్ పట్టణంలోని పోలీస్ లైన్‌లో పోలీసు ఇన్‌స్పెక్టరును నాయక్ ఒకరు కాల్చి చంపినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

'ప్రజాస్వామ్యం సఫలతకు సామాజిక విప్లవం అవసరం'

సాంఘిక సంక్షేమ శాఖ సదస్సులో గవర్నర్ శ్రీ ఖండూబాయ్ దేశాయ్ ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 24 —

మన ప్రజాస్వామ్యం అర్థవంతమయ్యేందుకు, సామాజిక విప్లవం తీసుకురావలసిన అవసరం వున్నదని, అందుకు సాంఘిక కార్యకర్తలు ముందుకురావాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూబాయ్ దేశాయ్ ఈ ఉదయం ఉద్బోధించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సాంఘిక సంస్కరణల సదస్సులో ప్రసంగిస్తూ, "పనం ఇప్పుడు అనుభవిస్తున్నది కేవలం రాజకీయ స్వాతంత్ర్యమే. సామాజిక విప్లవం వచ్చినప్పుడే దానికి పరిపూర్ణత్వం వుంటుంది" అని ఆయన అన్నారు.

సభకు సంక్షేమశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

సాంఘిక విప్లవం తెచ్చేందుకు, ప్రభుత్వం దోహదకారిగావుంటుంది కాని, చట్టాల ద్వారా సాధ్యంకాదని అనుభవాలు రుజువు చేశాయి. బాల్య వివాహాలను అరికట్టేందుకు శారద చట్టం తీసుకువచ్చాం. దాని వ్యర్థమైంది. అదేవిధంగా పరకట్న నిషేధాలు, మద్యపాన నిషేధాల చట్టాలు తెచ్చాం. కార్యకర్తలే ముందుకువచ్చి, సామాజిక విప్లవానికి కృషిచేయాలని గవర్నర్ ఉద్బోధించారు.

గత 25 సంవత్సరాలు ఆర్థిక, రాజకీయంగా తీసుకువస్తున్న మార్పులు, సామాజిక మార్పు రానిదే ఫలవంతంకావని, ఆ సామాజిక మార్పుకు ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చుపెట్టినా తక్కువేనని గవర్నర్ అన్నారు.

సామాజిక మార్పు రానిదే తీసుకువస్తున్న ఆర్థిక, రాజకీయ సమానత్వాలు కేవలం వినాదాలుగానే మిగిలిపోతాయి తప్ప, అవి అర్థవంతం కావని గవర్నర్ అన్నారు.

మన మనసుల్లో మానవతావాదం వృద్ధి పొందనిదే సామాజిక సంస్కరణలు సాధ్యంకావు. అందుకు అవసరమైన విద్యా విధానాన్ని రూపొందించవలసి వుంటుంది. అని ఆయన అన్నారు.

మన సమాజంలో పేరుకుపోతున్న అవినీతి, బోపరితనాన్ని అరికట్టనిదే, మన ఆర్థిక, సామాజిక సంస్కరణలు సత్ఫలితాలనివ్వవని, సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ కృష్ణారావు అన్నారు.

సంఘంలో వున్న అసమానతలను తొలగించేందుకు సాంఘిక విప్లవం తీసుకువచ్చేందుకు ప్రధాని శ్రీమతి గాంధి కృషి చేస్తున్నారు. అనేక అభ్యుదయకరమైన సంస్కరణలు తెస్తున్నారు. అందులోని భాగమే ప్రివిపర్సులను రద్దు చేయడం, బ్యాంకులను జాతీయం చేయడం భూసంస్కరణలు అమలుచేయడం మున్నగునవి, ఆర్థిక అసమానతలు తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలు అని ఆయన అన్నారు.

మన జీవితానికి ఎంత అవసరమైనదో అనుభవించాలి, ఆ మేరకు సమాజంలో పరి

(మిగతా 3 వ పేజీలో)



పనామా గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి
విజయ మిచ్చే సిగరెట్ విజయుని హక్కు !



33 వేల టన్నుల గోధుమ, మొక్కజొన్న

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) శ్రీకాళహస్తి, సెప్టెంబరు 24—

ఆంధ్రప్రదేశ్‌కు ఇతర రాష్ట్రాల నుంచి 33 వేల టన్నుల గోధుమ, మొక్కజొన్న సప్లయి చేసుకొన సున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న చిత్తూరులో చెప్పారు.

ప్రసంగం. నెల్లూరుజిల్లాల దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటన అనంతరం ముఖ్యమంత్రి నిన్న చిత్తూరు జిల్లా పర్యటన ప్రారంభించారు.

ముఖ్యమంత్రికి చిత్తూరు జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద వలువురు ప్రముఖులు స్వాగతం చెప్పారు. పరిషత్ చైర్మన్ శ్రీ వి. రాజారెడ్డి స్వాగతపత్రం సమర్పించారు.

ప్రధాని ప్రకటించిన సహాయం 28 కోట్లలో ఇప్పటికి రెండుకోట్లు అభించినవని పథకాలను ప్రారంభించవలసిందిగా కలెక్టర్లను ఆదేశించామని ముఖ్యమంత్రి చెప్పారు.

వివిధ ప్రాంతాలలో దుర్భిక్షపరిస్థితులలో తేడాలున్నాయని అందువల్ల సహాయంలో కూడా తేడా వుంటుందని ఆయన అన్నారు.

చిత్తూరుజిల్లాకు కూడా కోటి రూపాయలు మంజూరు చేస్తామని. 14 వందల కార్యక్రమాలకు కలెక్టర్ నన్నాహాలు చేస్తున్నారని శ్రీ నరసింహారావు చెప్పారు. గత సంవత్సరం జిల్లాలో 62 లక్షలు వ్యయం చేశారు. ఈ సంవత్సరం నాలుగు కోట్లు మేరకు కార్యక్రమాలు చేపడతామని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాలకరవరా, మంచినీటి సౌకర్యాలు దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు అతి ముఖ్యమైనవని ఆయన చెప్పారు.

దుర్భిక్ష నివారణకు గ్రామప్రాంతాలలోని నిరుద్యోగులకు పనులు చూపడానికి మాత్రమే ఇప్పుడు ప్రయత్నాలు చేస్తున్నట్టు ఆయన అన్నారు.

ఇంతవరకు మంచినీటి సౌకర్యం కల్పించడానికి ఒకటిన్నర కోట్లు వ్యయం చేసినట్టు ఆయన చెప్పారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలలో పూర్తిగా సహకరించాలని ఆయన ప్రజలకు, అధికార, అనధికారులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం ముఖ్యమంత్రి చిత్తూరు పంచాయతీ సమితి సందర్శించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. పి. వెంకటేశ్వరచౌదరి నుంచి విజ్ఞప్తిపత్రం స్వీకరించారు.

కార్మిక వర్గానికి సహాయంచేసే నిమిత్తం ఎనిమిది లక్షలు మంజూరు చేయాలని, చౌకదుకాణాలు తెరిపించాలని, ఋణాల వసూలు వాయిదా వేయాలని సమితి అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నరసింహారావు పాకాల, దామలచెరువు, మల్లవరం, రంగంపేట, తిమ్మారెడ్డిపల్లి మున్నగు గ్రామాలు కూడా సందర్శించారు. ప్రతి గ్రామంలో పెద్దఎత్తున ఆయనకు స్వాగతం చెప్పారు.

నల్లగొండ జిల్లాలో విస్తృత ఉపాధి కల్పన పథకాలు

1972-73 లో 25 లక్షలు మంజూరు అయినట్టు కలెక్టరు వెల్లడి

నల్లగొండ, సెప్టెంబర్ 24— జిల్లా పరిషత్తు ఒకటవ స్థాయిసంఘ సమావేశం ఇటీవల కలెక్టరు శ్రీ ఎల్. సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది.

1972-73 సంవత్సరంలో విస్తృత ఉపాధికల్పన పథకాలకు 25 లక్షలు మంజూరు చేసినట్టు, అందులో 12 లక్షలు అర్హుచేసినట్టు సుబ్బయ్య తెలియజేశారు.

స్వల్పకాలిక ఋణాల కార్యక్రమం కింద ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు, క్రిమినాశకాల మందులకు 33 లక్షలు మంజూరు చేసిందని కూడ ఆయనచెప్పారు.

తెలంగాణా అభివృద్ధి ప్రత్యేక పథకం కింద 1972-73 లో 48.89 లక్షల వ్యయముతో 35 పథకాలు చేపట్టినట్టు ఆయన చెప్పారు.

ఇందులో నల్లగొండ జిల్లాకు పదిలక్షలు లభించాయని ఆయన చెప్పారు.

సూర్యాపేట పారిశ్రామిక వాడలో 12 ఫ్యాక్టరీ షెడ్డులు నిర్మించామని, అవి పూర్తిగా ఉపయోగంలో వున్నాయని ఆయన చెప్పారు. 77 ప్లాట్లకుగాను ఇప్పటికి 14 ప్లాటులు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

నల్లగొండ జిల్లాలో యంత్రాల కొనుగోలు, ఫ్యాక్టరీ షెడ్డుల నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ రూ 21,55,000 లు మంజూరు చేసిందని శ్రీసుబ్బయ్య చెప్పారు.

ఈ ఏడాది 120 యూనిట్లకు స్టేట్ బ్యాంకు 90 వేల రూపాయల ఋణాలు ఇచ్చిందన్నారు.

రెండవ స్థాయి సంఘం సమావేశంలో శ్రీ సుబ్బయ్య మాట్లాడుతూ, జిల్లాలో స్వల్పకాలిక ఋణాలు 97 లక్షలు, దీర్ఘకాలిక ఋణాలు 15 లక్షలు పంచిపెట్టినట్టు తెలిపాడు.

అయిదు, అరు, ఏడు స్థాయిసంఘాల సమావేశాలు పరిషత్తు చైర్మన్ శ్రీకె రంగారెడ్డి అధ్యక్షతన జరిగాయి.

షెడ్యూలు కులాల ప్రభుత్వ హాస్టళ్ల నిర్వహణకు అయిదవ స్థాయి సంఘం రు. 1,59,650 లు మంజూరుచేసింది. షెడ్యూలు కులాలవారికి పాడి గేదెల కొనుగోలుకు 20 వేలు. వెనుకబడిన కులాలవారికి పది వేలు కూడ ఈ సమావేశంలో మంజూరయ్యాయి.

సమాజాభివృద్ధి వారోత్సవాల నిర్వహణకు ఆరవ స్థాయి సంఘం 15 వేలు మంజూరు చేసింది.

తాళ్ళరేవువద్ద ప్రైవేటు రంగంలో పడవల తయారీ

లొమ్మిది ఎకరాల స్థలం కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబరు 24— ఇక్కడకు 11 మైళ్ళ దూరంలో గల తాళ్ళరేవులో ప్రైవేటు రంగంలో పడవల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర మత్స్య శాఖ డైరెక్టరు శ్రీ కె. చంద్రయ్య ఇక్కడ తెలియజేశారు. దీనికి మొత్తం తొమ్మిది ఎకరాల స్థలం కేటాయిస్తారు. ప్రభుత్వం మూడు లక్షల రూపాయల వ్యయంలో పారిశ్రామిక ఉపాంగాలను ఏర్పాటు చేసింది. అవసరమైనప్పుడు పడవల ఉత్పత్తిని ప్రభుత్వం చేపడుతుంది.

పురాతన కాలంలో తాళ్ళరేవు, కోరింగ పడవల పరిశ్రమకు పేరొందిన స్థలాలు. గోదావరినది ఇసుకమేటల మూలంగా పై రెండురేవుల ప్రాముఖ్యత తెరమరుగయింది.

పడవల తయారీపథకం సమితి ఇటీవల శ్రీ చంద్రయ్య అధ్యక్షతన సమావేశమై, ఎనిమిది కోస్తా జిల్లాలలో ఏడు మత్స్యకారుల సహకార సంఘాలకు 37 యంత్రపు పడవలను కేటాయించింది.

ఈ పడవలకు 37 లక్షల వ్యయంలో ఇటీవలనే కాకినాడలోని పడవల తయారీ కేంద్రంలో నిర్మించారు.

మొత్తం 118 దరఖాస్తులకుగాను 37 దరఖాస్తులకు పడవలు వచ్చే వారి ప్రాంతపడిరపై కేటాయించడం జరిగింది. ఈ పడవలను అడ్డె కొనుగోలు పద్ధతిపై సరఫరా చేశారు. ఇప్పటివరకు కాకినాడలోని ప్రభుత్వ పడవల కేంద్రంలో 400 పడవలు తయారు చేశారు.

దేశంలో మరి అయిదు వ్యవసాయ క్షేత్రాలు

నెలకొల్పడానికి కేంద్ర సంస్థ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాల సంస్థ దేశంలో మరి అయిదు వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడానికి సంకల్పించింది.

ఈ క్షేత్రాలను ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్‌లలో ఏర్పాటుచేస్తారు.

ప్రస్తుతం ఈ సంస్థ వివిధ రాష్ట్రాలలో 11 కేంద్ర వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్నది.

కలర్ పాజిటివ్‌ల కొరతవల్ల చిత్ర నిర్మాణానికి అవరోధం

దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి ఆందోళన

మద్రాసు, సెప్టెంబర్ 24— కలర్ ఫిలిమ్ పాజిటివ్ కొరత మూలంగా వర్ణ చిత్రాల నిర్మాణానికి అవరోధంగా వున్నట్టు దక్షిణ భారత చలనచిత్ర వాణిజ్య మండలి పేర్కొన్నది.

ఈ కొరతమూలంగా సవరాత్రి, దీపావళి పండుగలకు విడుదలకావలసిన పెద్ద చిత్రాలు ఆగిపోయాయని కూడ మండలి తెలియజేసింది.

అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలలో

ప్రెసిడెంట్ నిక్సన్ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి

వచ్చే అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలలో ఎవరు గెలుస్తారోనన్నది ప్రపంచ వ్యాప్తంగా కుతూహలం కలిగిస్తున్న ప్రశ్న. ఈ పారి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన శ్రీ నిక్సన్‌తో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి అయిన శ్రీ మెక్‌గవర్న్ పోటీ చేస్తున్నారు. ఈయనగట్టి ప్రత్యర్థి అని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ ఇద్దరు అభ్యర్థుల బలాబలాలనుపట్టి, అమెరికాను ఎదుర్కొంటున్న తీవ్రమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యలనుపట్టి, ఈ ఎన్నిక 1960 లో నిక్సన్‌కు, జాన్ కెనెడీకి జరిగినంతటి తీవ్రస్థాయిలో జరగవచ్చునని భావిస్తున్నారు. రెండవసారి అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికకావడం ద్వారా తనస్థానాన్ని విలువకోవాలని నిక్సన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ. 1960 లో కెనెడీనుంచి ఎదుర్కొన్నంతటి తీవ్ర ప్రతిఘటనను ఆయన ఈసారికూడా ఎదుర్కొనవలసి వచ్చేటట్టున్నది. కాగా, ఎవరు గెలుస్తారు?

అమెరికా ఎన్నికల వ్యవస్థ

ఈ ఇద్దరు అభ్యర్థుల బలాబలాలను గురించి చర్చించేముందు అమెరికా రాజకీయ వ్యవస్థను సందర్శించిన కొన్ని విశేషాంశాలనేవిశ్లేషించాలి. సాధారణంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో వున్న దేశాలలో ఎన్నికలలో జయాపజయాలు పార్టీ యంత్రాంగంపై ఆధారపడి వుంటాయి. కాని, అమెరికా అధ్యక్ష ఎన్నికలలో అభ్యర్థి వ్యక్తిత్వంపై జయాపజయాలు ఆధారపడి వుంటాయి. ఎవరు ఎవరి పోటీ చేస్తున్నారు? అనే దానికి కూడా అమెరికా ఎన్నికలలో ప్రాధాన్యం వుంటుంది. ఇద్దరిలో ఎవరికి రాజకీయ సామర్థ్యం, ఆకర్షణా శక్తి, విజ్ఞానం అధికమనే ప్రశ్నకు కూడా ప్రాధాన్యమిస్తారు. జాతీయ, అంతర్జాతీయ రంగాలలో అమెరికా ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను తాను సమర్థంగా పరిష్కరించగలనన్న అభిప్రాయాన్ని ఏ అభ్యర్థి ఓటర్లకు కలిగించగలడో అతడికి విజయం చేకూరుతుంది. వ్యక్తిత్వ బలం వల్లనే 1960లో కెనెడీ నిక్సన్‌ను ఓడించగలిగారు. దాన్ని పురస్కరించుకునే 1964 లో గోల్డ్‌వాటర్‌పై జాన్సన్, 1968 లో హంఫ్రీపై నిక్సన్ విజయం పొందగలిగారు. వచ్చే నవంబర్ ఎన్నికలలో కూడా ఇదే విషయం ప్రాధాన్యం వహిస్తున్నది.

రెండవసారి పోటీచేసి, ఓడిన సందర్భాలు

అమెరికా ఎన్నికలలో అధ్యక్షుడుగా వున్న వ్యక్తి రెండవసారి ఆ పదవికి పోటీచేసి ఓడిపోవడం అసాధారణ మేమీకాదు. అధ్యక్షుడుగా వున్న వ్యక్తి రెండవసారి పోటీచేస్తే, ఓడిపోడన్న అభిప్రాయం సరికాదని అమెరికన్ రాజకీయ చరిత్ర విరూపిస్తున్నది. 1838 లో అమెరికా అధ్యక్షుడుగా వున్న డెమొక్రాట్ గ్రోవర్ క్లీవ్‌లాండ్ రిపబ్లికన్ అభ్యర్థి బెంజమిన్ హారిసన్‌తో పోటీచేసి ఓడిపోయారు. కాని, 1892 లో జరిగిన అధ్యక్ష ఎన్నికలో తిరిగి క్లీవ్‌లాండ్ హారిసన్‌తో పోటీచేసి గెలిచారు. అలాగే 1932 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు హెర్బర్ట్ హూవర్‌ను ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ ఓడించాడు. అలాగే 1968 లో తిరిగి పోటీ చేయవలసిన లిండన్ జాన్సన్ తాను ఓడిపోతానని భావించడం వల్ల తిరిగి పోటీ చేయలేదు. కాబట్టి, అమెరికా అధ్యక్షులుగా పున్నంత మాత్రాన రెండవసారి పోటీచేసే గెలుస్తాడన్న రూలేమీ లేదు. కాగా, అప్పటికప్పుడు నిర్వచించే పరిస్థితులపై అమెరికా అధ్యక్షపదవికి ఎన్నికలు జరుగుతాయని. అప్పటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులకు అనుకూలమైన అభ్యర్థిని అమెరికన్ ఓటర్లు కలిస్తారని చెప్పవచ్చు.

అధ్యక్ష పదవిలో వున్న వ్యక్తి రెండవసారి ఆ పదవికి పోటీచేసినప్పుడు అంతకు పూర్వం

డాక్టర్ పి. సిన్హా

నాలుగు సంవత్సరాలలోను అతడు పదవిని నిర్వహించిన తీరును ఓటర్లు అంచనా వేయడం సహజం. దాని స్వయంగా చేసిన వాగ్దానాలను అతడు నెరవేర్చి వున్నట్టయితే, అతడికి రెండవసారి ఎన్నికలో గెలిచే అవకాశాలు హెచ్చుగా వుంటాయి. కాని, తన వాగ్దానాల పాలన విషయంలో అతడు విఫలుడైతే, సాధారణ ఓటర్లలోనే కాక, తన పార్టీలో కూడా అతనికి చాలామంది శత్రువులు బయలుదేరుతారు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాతీయ, అంతర్జాతీయ రంగాలలో నిక్సన్ ఏమి వాగ్దానం చేశాడు? వాటిని ఎంతవరకు నెరవేర్చాడు? అన్న విషయాన్ని మనం పరిశీలించుదాం.

నిక్సన్ వాగ్దానాలు

1968 లో అమెరికా అధ్యక్ష పదవికి తనను అభ్యర్థిగా ఎన్నుకున్నప్పుడు శ్రీ నిక్సన్ అమెరికన్ ప్రజలకు చేసిన వాగ్దానాలిని: అమెరికా ఏకులలో ప్రజలు భద్రంగా తిరగడానికి అవకాశం కల్పించడం; శాంతి భద్రతలను పునరుద్ధరించడం; నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం; ఆర్థికాభివృద్ధిని సాధించడం; వివిధ జాతులమధ్య ఉద్రిక్తతను, సంక్షోభాన్ని తొలగించడం.

ఈ వాగ్దానాలు అమెరికన్ ఓటర్లను చాలా సంతృప్తి కలిగించాయి. ఎందువల్లనంటే, కెనెడీ, జాన్సన్‌ల హయాంలో దేశంలో పౌరహక్కుల ఉద్యమం తీవ్రరూపం దరించింది; తత్ఫలితంగా దేశంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. డెమొక్రాట్లకు నల్లవారిపట్ల సానుభూతి వుండడంవల్ల, వారు నీగ్రోలను బాగా ప్రోత్సహించారని, ఈ నీగ్రోలే దేశంలోని సంక్షోభాలన్నింటికి కారకులని భావించేవారు చాలమంది వున్నారు.

ఈ సమస్యలన్నింటిని తాను గట్టిగా ఎదుర్కొని పరిష్కరించగలనని నిక్సన్ వాగ్దానం చేసినందువల్ల ఓటర్లు ఆయనను విశ్వసించి గెలిపించారు. దీనికి తోడు ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిగా "ఉక్కుమనిషి"గా పేరెన్నికగన్న స్పిరో అగ్న్యును నిక్సన్ నిర్లక్ష్యంచేయడంవల్ల ధైర్యం, దృఢ సంకల్పంగల వ్యక్తిగా అమెరికన్ ఓటర్ల దృష్టిలో నిక్సన్ "ఇమేజ్" బాగా పెరిగింది. ఇందువల్ల, ఆయన పరిగణనీయమైన సంఖ్యలో అమెరికన్ ఓటర్ల మద్దతును సంపాదించారు.

నిక్సన్ వైఫల్యాలు

అయితే, పదవిలోవున్న నాలుగు సంవత్సరాల లోను తాను చేసిన వాగ్దానాలను నిక్సన్ నెరవేర్చలేదు. అమెరికా వీధులలో ఇప్పటికీ ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా సంచరించడానికి వీలులేదు. పైగా, అక్కడ శాంతిభద్రతల పరిస్థితి మరింత అధ్వాన్నంగా వున్నది. ఇప్పుడు రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత ప్రజలు బయటికి పోవడానికే భయపడుతున్నారు. అమెరికాలోని ఒక పెద్ద వార్తాపత్రిక ఎడిటర్ ఇటీవల దేశంలోని ప్రధాన నగరాలన్నింటిని సందర్శించి, అక్కడ వీధులలో ప్రజల భద్రతకు ప్రమాదం ఇంకా తొలగలేదని స్పష్టం చేశారు.

అదే విధంగా దేశం ఆర్థిక పరిస్థితిని కూడా నిక్సన్ అభివృద్ధిపరచలేకపోయాడు. మధ్య, చిన్న రకం వ్యాపారస్థుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. ఫ్రాన్స్, జపాన్, బ్రిటన్ వంటి దేశాలలో డాలరుకుఅసలు విలువ ఇవ్వడానికి నిరాకరించడంవల్ల దాని విలువ క్షీణిస్తున్నట్టు స్పష్టమౌతున్నది. డాలరు కొనుగోలు విలువ పూర్తిగా పడిపోయింది. వచ్చే నవంబర్ ఎన్నికల తొలగా ఇవి పుంజుకునే అవకాశం కనిపించడం లేదు.

దేశీయ సమస్యలలో అత్యంత ఆందోళన కలిగిస్తున్నట్టిది నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్య. ఇటీవలికాలంలో నిరుద్యోగం ఎన్నడూ నూటికి మూడు, నాలుగు శాతం మించలేదు. కాని, నిక్సన్ పరిపాలనలో అది 5.9 శాతం వున్నది. ఇప్పటికే 5.5 శాతంలో వున్నది. పిహెచ్. డి. డిగ్రీవు వున్నవాడు కూడా చిల్లర వ్యాపారాలుచేసి కాలక్షేపం చేయవలసి వస్తున్నది.

జనాభాలో నూటికి ఎనిమిది మంది మాత్రమే వ్యవసాయంపై ఆధారపడి, మిగిలిన 92 మంది వ్యవసాయేతర రంగాలలో జీవించవలసిన దేశంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా వుంటుందో మనం ఆలోచించుకోవచ్చు.

కాగా, ఆర్థికాభివృద్ధిని కోరే వారందరు కూడా తమకు లభించిన, లభించకపోయిన, రనీనం ఒక పారి ప్రయత్నించి చూడామనే ఉద్దేశంతోనైనా ఇప్పటి ప్రభుత్వాన్ని మార్చడానికి ప్రయత్నించడం సహజం. (సశేషం)

యూరప్ ఉమ్మడి మార్కెట్‌తో ఇండియా వాణిజ్య ఒప్పందం

త్వరలో జరిగేటట్టు కృషిచేయగలమని ఢిల్లీలో బ్రిటిష్ మంత్రి రిప్పన్ వాగ్దానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—

యూరప్ ఉమ్మడి మార్కెట్‌తో ఇండియా వాణిజ్య సహకార ఒప్పందం వీలయినంత త్వరగా జరగడానికి తమ దేశం శాయశక్తులా కృషి చేస్తున్నదని బ్రిటిష్ మంత్రి జాఫరీ రిప్పన్ నిన్న భారత నాయకులకు హామీ నిచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో టిప్ కమిషన్ ఒక ప్రతిపాదనను ఆమోదించినప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన 40 నిమిషాల చర్చలలోను, విదేశీ వాణిజ్య మంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రాతో జరిపిన ఇష్టాగోష్ఠి చర్చలలోను ఆయన ఈ వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది.

రిప్పన్, మిశ్రాల మధ్య 70 నిమిషాల సేపు చర్చలు జరిగినవి. బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరడంవల్ల బ్రిటన్‌లో ఇండియా వాణిజ్యం ఏర్పాట్లు దెబ్బతినకముందే ఉమ్మడి మార్కెట్‌లో ఇండియా ఒప్పందానికి అవకాశం కల్పించాలని శ్రీ మిశ్రా ఈ చర్చలలో బ్రిటిష్ మంత్రిని పదే పదే కోరినట్టు తెలుస్తున్నది.

ఉమ్మడి మార్కెట్‌లో విస్తృతమైన ప్రపంచ శాంతి, సౌభాగ్యాలకు మరింత తోడ్పడుతుందన్న బ్రిటన్ అభిప్రాయాన్ని అంగీకరిస్తూనే, జనవరి తరువాత కూడా బ్రిటన్‌కు ఇండియా చేసే ముఖ్యమైన ఎగుమతులకు రక్షణ కల్పించాలని శ్రీ మిశ్రా కోరినట్టు తెలుస్తున్నది.

పద్నాలుగు దేశాల ప్రయోజనాలకు భంగం కలగని విధంగా ఉమ్మడి మార్కెట్ సహాయం వుండాలని ఆయన వివరించినట్టు తెలుస్తున్నది.

బ్రిటిష్ మంత్రి తిరిగి సోమవారంనాడు శ్రీ మిశ్రాతో చర్చలు జరుపుతారు. ఆయన నేడు ఆగ్రా సందర్శిస్తారు.

నీరి చర్చలలో ఉభయదేశాల అధికారులు పాల్గొన్నారు.

ప్రస్తుతం బ్రిటన్‌కు ప్రముఖంగా జరుగుతున్న జనపనార, వస్త్రాలు, తేయాకు వంటి ఎగుమతుల గురించి సమగ్రంగా చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది.

గత సంవత్సరం ఇండియా బ్రిటన్‌కు, యూరప్ ఉమ్మడి మార్కెట్టు దేశాలకు 260 కోట్ల మేరకు ఎగుమతి చేసింది, వీటిలో 170 కోట్ల రూపాయల మేరకు బ్రిటన్ స్వీకరించింది.

ఇండియాతో సమగ్ర వాణిజ్య సహకార ఒప్పందానికి ఉమ్మడి మార్కెట్ ఎగ్జిక్యూటివ్ కమిషన్ ఒక ప్రతిపాదనను ఆమోదించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదనను మార్కెట్ మంత్రుల మండలి ఆమోదించవలసి వున్నది.

అజికోడన్ మృతికి పలువురి సంతాపం

త్రిచూరు జిల్లాలో సంపూర్ణ హర్తాళ్

కొట్టాయం, సెప్టెంబర్ 24— ప్రముఖ మార్క్సిస్టు నాయకుడు అజికోడన్‌ను హత్య చేసిన వార్తవిని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

రాజకీయ ప్రత్యర్థులను దండించడం ప్రజాస్వామ్యానికి మంచిమాదనకాదని శ్రీ మీనన్ అన్నారు.

"శ్రీ అజికోడన్ నాకు 25 సంవత్సరాల స్నేహితుడు. సహచరుల ప్రేమను పొందిన నిజమైన ప్రజానాయకుడు ఆయన" అని శ్రీ మీనన్ అన్నారు.

హోం మంత్రి కరుణాకరన్

అజికోడన్ హత్యకు రాష్ట్ర హోం మంత్రి శ్రీకరుణాకరన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, రాజకీయ మనస్పర్థలను కత్తులద్వారా తీర్చుకోవడం ప్రమాదకరమని అన్నారు. నేరస్థులను తప్పక బంధించగలమని ఆయన చెప్పారు.

ఈ వార్త నాకు చాల దుఃఖాన్ని కలిగించిందని కేరళ సంఘటితి రాష్ట్ర మంత్రి శ్రీ కె. అవుకుదేర్ కుట్టి అన్నారు.

త్రిచూర్ జిల్లా అంతటా హర్తాళ్

జిల్లా మార్క్సిస్టు పార్టీ పిలుపు మేరకు త్రిచూర్ జిల్లా అంతటా నేడు హర్తాళ్ జరిగింది.

టాక్సీలు, ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులు ఆగిపోయాయి. రెస్టారెంట్లు, చివరకు చిన్న టీ దుకాణాలు కూడా మూసివేశారు.

శ్రీ అజికోడన్ భౌతిక కాయానికి రేపు వడ్యాంబాంమ్‌లో అంత్యక్రియలు జరుగుతాయని మార్క్సిస్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

మృతదేహాన్ని నేటి మధ్యాహ్నం త్రిచూర్‌నుంచి కన్నూర్ తీసుకువస్తారు. అక్కడ ప్రజలు తమ నాయకుని అంతిమ దర్శనం చేసికోవడానికి వీలుగా టౌన్ హాలులో ప్రదర్శనకు వుంచుతారు.

అంత్యక్రియలకు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ సహా మార్క్సిస్టు పార్టీ ప్రముఖ నాయకులు హాజరవుతారని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

ఇండియా, ఈజిప్టులమధ్య కొత్త వాణిజ్య ఒప్పందం

ఢిల్లీలో సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— ఇండియా, ఈజిప్టులు తమ రెండు దేశాలమధ్య వాణిజ్యంలోగల చిక్కులను పరిష్కరించుకొనగలిగాయి.

వచ్చే నెలనుంచి ప్రారంభంకానున్న ఏడాదిలో రెండు దేశాలమధ్య మొత్తం 63 కోట్ల రూపాయల మేరకు వాణిజ్యం జరగగలదని ప్రకటించారు.

1972 అక్టోబర్ 1 వ తేదీనుంచి 1973 సెప్టెంబర్ 30 వ తేదీ వరకు అమలులో వుండే కొత్త వాణిజ్య ఒప్పందంపై నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి.

ఇండొనీసియాకు ఇండియా సైకిల్స్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— ఇండొనీసియాకు ఇండియా త్వరలో 111 వేల సైకిల్స్‌ను ఎగుమతి చేయనున్నది. వీటి విలువ 1.65 కోట్ల రూపాయల మేరకు వుంటుంది.

ఆగ్రాయావాలోని ఒక సైకిల్స్ తయారీ సంస్థ ఇండొనీసియాకు 1.25 కోట్ల విలువగల 81 వేల సైకిల్స్ ఎగుమతిచేయడానికి ఇటీవల జకర్తాలో ఒక ఒప్పందం పదుస్తున్నది. 40 లక్షల రూపాయలు విలువగల మరి 30 వేల సైకిళ్ళను కూడా ఈ సంస్థ ఇండొనీసియాకు ఎగుమతి చేస్తుంది.

వాఘా, అట్టారీలవద్ద సరిహద్దు చెక్‌పోస్టులు

తెరిచి వుంచడానికి భారత ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— వాఘా, అట్టారీల వద్దవున్న సరిహద్దు చెక్‌పోస్టులను తిరిగి తెలియజేసేంతవరకు భారతప్రభుత్వం ప్రతిరోజూ తెరిచి వుంచుతుందని అధికార వర్గాలు నిన్న ఇక్కడ తెలియజేశాయి.

యుద్ధకాలంలో భారత, పాకిస్తాన్ దేశాలలో వుండిపోయిన వారు తిరిగి వారు స్వదేశాలకు చేరుకొనడానికి వీలుగా సరిహద్దు చెక్‌పోస్టులను సెప్టెంబర్ 20 వ తేదీనుంచి 28 వ తేదీవరకు తెరిచి వుంచడానికి ఇరు దేశాల ప్రభుత్వాలు అంగీకరించాయి.

సెప్టెంబర్ 28 వ తేదీ తరువాత కూడా వారివైపు చెక్‌పోస్టులను ఇదేవిధంగా తెరిచి వుంచడానికి పాకిస్తాన్ అంగీకరించగలదని ఆశిస్తున్నట్టు వారు చెప్పారు.

104 మంది పాక్ యుద్ధ ఖైదీలు

స్వదేశం పంపడానికి ఇండియా సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— జమ్ము పడినమరి 104 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను, 19 మంది పౌరులను ఇండియా త్వరలో స్వదేశానికి పంపించనున్నది.

ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ రెడ్‌క్రాస్ సంస్థకు తెలియచేసి, పాకిస్తాన్ ఎంతమంది భారతీయ యుద్ధ ఖైదీలను స్వదేశం పంపిస్తుందో తెలుసుకోవాలంటిందని కోరింది.

వ్యాధిగ్రస్తులైన, గాయపడిన 284 మంది పాక్ యుద్ధఖైదీలను ఇంతకుముందు భారతదేశం స్వదేశానికి పంపించింది. 15 మంది పౌరులను కూడా పంపించింది. పాకిస్తాన్ 27 మంది భారతీయ యుద్ధ ఖైదీలను, ఒక పౌరుడ స్వదేశం పంపించింది.

1972 సెప్టెంబర్ 25 సోమవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
భాద్రపద బహుళ తదియ
తదియ: రా॥ 12-09
అశ్వని: రా॥ 8-58
వర్జ్యం: సా॥ 5-22 నుంచి 6-48 వరకు
దు॥ 5-38 నుంచి

* * *

1972 సెప్టెంబర్ 26 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
భాద్రపద బహుళ చవితి. చవితి:
రా॥ 9-01. భరణి: సా॥ 6-36
శేష వర్జ్యం: ఉ॥ 7-04
దు॥ 5-32

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అన్ని వయసులలోను విద్య నేర్పే విధానం

అన్ని దేశాలలోను అనుసరించాలని అంతర్జాతీయ కమిషన్ సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24—

మనం మనుదు మూడు సంపన్న దేశాలలోను, వర్తమాన దేశాలలోను మనిషి జీవితకాల మంతా నేర్చుకునే పద్ధతిలో విద్యా విధానం వుండాలని ప్రపంచ వైజ్ఞానికసంస్థ నియమించిన అంతర్జాతీయ కమిషన్ సూచించింది.

ఏడుగురు సభ్యులతోకూడిన ఈ కమిషన్‌ను, విద్యాభివృద్ధి గురించి సూచనలు చేసే నిమిత్తం ఏర్పాటు చేశారు.

ఫ్రెంచ్ మాజీ ప్రధాని, విద్యా మంత్రి ఎడ్గార్‌ఫౌర్ అధ్యక్షతన గల ఈ కమిషన్ వెలువరించిన నివేదికను వైజ్ఞానిక సంస్థ సర్వ సభ్య సమావేశంలో పరిశీలిస్తారు. ఈ సమావేశం పారిస్‌లో వచ్చే నెలలో జరుగుతుంది.

ఒక్కొక్క వ్యక్తి అవసరాలను, సదుపాయాన్ని బట్టి విద్యను అన్ని వయసులలోను నిర్వహించాలని ఈ కమిషన్ సిఫార్సు చేసింది. విద్యా ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకుని, దశలవారీగా విద్యాబోధన వుండాలని సూచించారు. విద్యను పాఠశాల నాలుగు గోడలకు పరిమితంచేసే విధానానికి స్వస్తిచెప్పాలని పేర్కొన్నారు. ప్రస్తుతంవున్న విద్యాసంస్థలను, సాంఘిక ఆర్థిక కార్యక్రమాను విద్యాప్రయోజనాలకు వినియోగించాలని వివరించారు.

విద్యాసంస్థలు వ్యక్తికి విభిన్నమైన అవకాశాలను కల్పించాలని. విద్య ప్రజలను చైతన్యవంతులను చేసే ఉద్యమ

గ్రంథ ప్రచురణలో ఆసియాలో ఇండియాకు ద్వితీయ స్థానం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24–ప్రపంచంలో పెద్ద ఎత్తున గ్రంథాలు ప్రచురించే దేశాలు ఆసియాలో రెండు వున్నాయి.

వీటిలో జపాన్ 1970 లో 31,429 గ్రంథాలు ప్రచురించగా, ఇండియా 14,141 గ్రంథాలు ప్రచురించింది.

అంతర్జాతీయ గ్రంథ సంవత్సరం సందర్భంగా ప్రపంచ వైజ్ఞానిక సంస్థ నిర్వహించిన దర్యాప్తు వల్ల ఈ విషయాలు వెల్లడైనవి.

ఇండియా, జపాన్ మధ్య గ్రంథాల ప్రచురణలో పెద్ద పోలికలు. పెద్ద తేడాలు వున్నాయని "కారియర్"లో ప్రకటించిన దర్యాప్తు వివరాల ప్రకారం తెలుస్తున్నది. రెండు దేశాలలోను సాహిత్యం ప్రథమ స్థానాన్ని, రాజకీయశాస్త్రం రెండవ స్థానాన్ని పొందినవి

జపాన్‌లో రాజకీయ శాస్త్రగ్రంథాలు 2752 ప్రచురితంకాగా కళలకు సంబంధించిన గ్రంథాలు 2186 ప్రచురింపబడినవి.

అయితే ఇండియాలో తృతీయస్థానం మతం, సాంకేతిక శాస్త్రం పొందినవి, రాజకీయశాస్త్రంలో 2717 గ్రంథాలు ప్రచురితంకాగా మతసంబంధమైన గ్రంథాలు 942 ప్రచురించారు.

1970 లో ప్రపంచంలో ఎక్కడయినా కాని, నిమిషానికి ఒక పుస్తకం ప్రచురించారు. ఈ సంవత్సరంలో మొత్తం 5,46,000 గ్రంథాలను ప్రచురించారు. ఈ సంఖ్య 20 ఏళ్ళనాటి సంఖ్యకంటె రెట్టింపు వున్నది.

ప్రపంచ వ్యాప్తంగా మిక్కిలి ప్రజాదరణ పొందిన అంశం సాహిత్యం, ఇందులో కల్పనా కథలు. కవిత్వం, సాహిత్య విమర్శ వున్నాయి. 1970లో విడుదల చేసిన గ్రంథాలు, కరపత్రాలలో 14 శాతం పైగా సాహిత్యానికి సంబంధించినవి. రెండవ స్థానంలో వున్న పరిశ్రమకు సంబంధించిన గ్రంథాలకంటె సాహిత్య గ్రంథాలు రెట్టింపు వున్నాయి. రాజకీయశాస్త్రం మూడవ స్థానం పొందింది. ప్రకృతి శాస్త్రం, విద్యాచరిత్ర, జీవిత చరిత్రలు, న్యాయశాస్త్రం, కళలకు సంబంధించిన గ్రంథాల సంఖ్య తక్కువగా వున్నది.

గ్రంథ ప్రచురణలో ముఖ్యమైన పది దేశాలలో ఎనిమిది దేశాలు సాహిత్య గ్రంథాలను ఎక్కువగా ప్రచురించినవి, ఈదేశాలు: అమెరికా, పశ్చిమ జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్, స్పెయిన్, ఇండియా, నెదర్లాండ్స్. సోవియెట్ యూనియన్, పోలాండ్ పరిశ్రమకు సంబంధించిన గ్రంథాలు ఎక్కువగా ప్రచురిస్తున్నాయి.

మరి తక్కువగా పుస్తకాలు ప్రచురించిన దేశం ఆఫ్రికాలోని బోట్స్వానా. ఈదేశంలో 20 పుస్తకాలు మాత్రమే ప్రచురితమైనవి.

అంతర్జాతీయ పుస్తక సంవత్సరానికి ప్రజల మద్దతు హెచ్చుగావున్నది. వందదేశాలు పైగా పుస్తకాల అభివృద్ధికి జాతీయ పథకాలు నిర్వహిస్తున్నాయి.

వైజ్ఞానిక సంస్థ నూతనమేరకు ఇండియాలో "కోట్లాదిమందికి పుస్తకాలు" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

అంతర్జాతీయ రచయితల సంస్థ ఒకటి. పిల్లల గ్రంథాల ప్రచురణకు ఒక కార్యక్రమం ప్రారంభించింది.

20 దేశాలకుపైగా సాహిత్య, అనువాద గ్రంథాలకు బహుమతులు ఇస్తున్నవి. ఫ్రెంచ్ ప్రభుత్వం ఈ సంవత్సరం వివాహంచేసుకున్న ప్రతి ఒక జంటకు అరు సాహిత్య గ్రంథాలను బహూకరిస్తున్నది.

ఆటోరిక్షా ప్రమాదంలో జర్నలిస్టులకుగాయాలు

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— ఆటోరిక్షా ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి అయిన ఒక ప్రయాణీకుని, డ్రయివరు తన ఆటోలోనే వేసుకొని కొంతదూరం వెళ్ళి కిందికి త్రోసి పారిపోతుండగా పోలీసులు వెంటాడి నిర్బంధించిన సంఘటన ఒకటి గత రాత్రి ఇక్కడ జరిగింది.

"ఆంధ్రజనత"దినపత్రికలో పనిచేస్తున్న శ్రీ పాండురంగారావు, అంజనబాబు అను ఇద్దరు జర్నలిస్టులు గత అర్ధరాత్రి తరువాత తమ ఆఫీసు పనిముగించుకొని గాంధీభవన్ నుంచి ఇంటికి వెడుతుండగా సర్దార్ పటేల్ విగ్రహం వద్ద వారు ప్రయాణం చేస్తున్న ఆటోరిక్షా లోల్తాపడింది.

ఆటో డ్రయివరు అతని ప్రక్కనే కూర్చున్న మరొక వ్యక్తి కలసి తీవ్రంగా గాయపడిన శ్రీ రంగారావును తిరిగి తమ ఆటోలో వేసుకొన్నారు. కొద్దిగాయాలు తగిలిన అంజన్‌బాబు తెవ్వరిల్లుకొనకముందే ఆటోను ఎక్కే అవకాశం ఇవ్వకుండా శరవేగంతో నాంపల్లివైపు బయలుదేరారు. కొంతదూరంవెళ్ళి వేగంగా పోతున్న ఆటోలో నుంచి గాయాలతోవున్న శ్రీ రంగారావును రోడ్డు మీదికితోసి వెళ్ళిపోయారు.

ఈలోగా వెనుకనుంచి వస్తున్న ఒక పోలీసు గస్తీబృందం ఈ దృశ్యంచూసి, ఆ ఆటోను వెంటాడి పట్టుకోవడంజరిగింది. ఆ తర్వాత రంగారావును ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు.

ఈ డ్రయివరుకు లైసెన్సు లేదని అంటున్నారు.

రాత్రిపూట కొందరు వ్యక్తులు, ముఖ్యంగా రిక్షాలు నడిపేవారు తమకు తెలిసిన ఆటోడ్రయివర్లు సహాయంతో డ్రైవింగ్ నేర్చుకొనడం, అర్ధరాత్రి నిర్మానుష్యంగా వుండే వీధుల్లో డ్రయివింగ్ నేర్చే మనిషి, నేర్చుకొనే మనిషి ఇద్దరూ ముందు సీటులోనే కూర్చుని శరవేగంతో ఆటోలు నడపడం నగరంలో తరచు జరుగుతున్నది.

రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ఆందోళన

అక్టోబర్ 3, 4, 5 తేదీలలో జరుపడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— అక్టోబర్ 3, 4, 5 తేదీలలో రాష్ట్రంలో దాదాపు నూరు కేంద్రాలలో తమ పార్టీ పెద్ద ఎత్తున పికెటింగ్ ప్రారంభించగలదని, ఆ ఉద్యమంలో దాదాపు 25 నుంచి 30 వేల మంది వరకు పాల్గొనగలరని ఆశిస్తున్నామని కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేటిఉదయం ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఈ ఆందోళనలో భాగంగా మంత్రుల గృహాల ముందు, అధికారవర్గం కానున సభ్యుల ఇళ్ళముందు కూడా పికెటింగ్ జరిపి, వారిని షోకాజ్ చేయగలమని ఆయన అన్నారు.

ప్రభుత్వ విధానాలను, దరల పెరుగుదలను వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తమ పార్టీ జరుపనున్న పోరాటంలో ఇది భాగమని ఆయన వివరించారు.

ఈ ఆందోళనలకు రాష్ట్ర పార్టీ నాయకులు, కెడిస్టేట్లు మాత్రమేగాక శ్రీ రాదా నారాయణరెడ్డివంటి ప్రముఖ నాయకులు కూడా నాయకత్వం వహించగలరని ఆయన చెప్పారు.

శ్రీ శంకర్‌దయాళ్ శర్మ ఆరోపణలు

ఢిల్లీలో అమెరికన్ దౌత్య కార్యాలయం ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— అమెరికా గూఢచార సంస్థపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకరదయాళ్‌శర్మ చేసిన ఆరోపణలను అమెరికన్ దౌత్యకార్యాలయం ప్రతినిధి ఒకరు ఖండించారు.

అటువంటి ఆరోపణలు రెచ్చగొట్టేవిగా వున్నాయని, విచారకరమైనవని అన్నారు.

శ్రీ దేశాయ్ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

వర్షానికు కృషి చేయాలి అని ఆయన అన్నారు.

స్వరాజ్యం వచ్చిన తర్వాత అవినీతి, స్వార్థం, సోమరితనం వ్యాపించింది. అందువల్లనే ఆర్థిక దుస్థితి ఏర్పడింది. సమాజంలోని ఈ అవినీతిని, స్వార్థాన్ని, సోమరితనాన్ని తగ్గించేందుకు సాంఘిక కార్యకర్తలు ముందుకు రావాలి అని మంత్రి అన్నారు.

లంచగొండితనం సర్వాంతర్యామి అయింది. ఇది సమాజాన్ని కృంగదీస్తుంది. దీన్ని అరికట్టకపోతే, సమాజం ముందుకు పోలేదు. అదేవిధంగా ధరలను అదుపులో పెట్టవలసిన బాధ్యత సమాజానికి వున్నది అని శ్రీ కృష్ణారావు అన్నారు.

అంతకుముందు సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ డైరక్టరు శ్రీ కె. చంద్రయ్య స్వాగతం చెప్పారు. తర్వాత న్యాయశాఖ కార్యదర్శి శ్రీ జి. వీరాస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సదస్సు సందర్భంలో ప్రముఖ వ్యక్తుల అధ్యక్షతన ఏర్పాటయిన అయిదు అధ్యయన బృందాలు, సాంఘిక సమైక్యతను పెంపొందించేందుకు పోరాడుచేయగల వివిధ అంశాలపై చర్చించి సిఫారసులు చేస్తాయి.

వివాహాలలో ఆడంబరాలు, బారీఖర్చుతో విందులు ఏర్పాటుచేయడం, గ్రామసర్పంచ్ మొదలుకొని, శాసనసభ్యులు, మంత్రులకు పూలదండలు వేయడం మానుకోవాలని, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సూచించారు.

సమాజంలో అనూచానంగా వస్తున్న కొన్ని ఆచారాలకై ఖర్చుపెట్టే ప్రతిపైసా, పేదవారికి ఉపయోగపడే విధంగా వుండాలని మంత్రి శ్రీ పండరి అన్నారు.

తాను మంత్రిఅయిన తర్వాత మొదటి 20 రోజులు, నాలుగువేల రూపాయలవిలువ గల పూలదండలు వేయడం జరిగిందని, ఒక్కొక్కరు 20, 30 రూపాయల విలువ గల దండలు వేశారని ఆయన అన్నారు.

మరొకసారి హైదరాబాద్‌లో హరిజన వివేకన సభలకు పట్టాలు ఇచ్చే కార్యక్రమంలో 160 మంది హరిజనులు 150 పూలదండలు తెచ్చారు. ఇకముందు పూలదండలు తీసుకురాకుండని వారికి సూచన చేశాను అని శ్రీ కృష్ణారావు అన్నారు.

ఈ రోజు ఉదయం సాంఘిక బహుమతి తగు సూచనలు చేసేందుకు ఏర్పాటయిన సదస్సులో ఒక్క గవర్నరుతో గులాబీల దండ వేయడం జరిగింది. మంత్రి శ్రీ పండరి పూలబాధ వేయలేదు.

ఒకవైపు దరల పెరుగుదల, మరొకవైపు ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ పెట్టి పోయి భోజనంలో ఎన్నో రకాల తినుబండారాలు పెడుతున్నారు. నాగరిక భాగమే తిని, మిగతావన్నీ విడిచిపెడుతున్నాం. విడిచి పెట్టడం పాపం కనుక దాన్ని కూడా వాడి, అని శ్రీ పండరి సూచించారు.

హైదరాబాద్‌లో శ్రీమతి సత్యమ్మ నరసింహారావు కళాశాల భవనాలకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. కళాశాల పాలకవర్గం అధ్యక్షులు శ్రీ పి. వి. రంగారావును, తమిళనాడు విద్యా మంత్రి శ్రీ నెడుంజెళియన్‌ను ఫోటోలో చూడవచ్చు

"నిక్సన్ ఎన్నికైతే వియత్నాం సమస్య సమసిపోదు"

హానోయ్ యుద్ధం కొనసాగించక తప్పదని 'నాన్‌దాన్' పత్రిక ఎడిటర్ వ్యాఖ్య

హానోయ్, సెప్టెంబర్ 23— వియత్నాం సమస్యకు పరిష్కారం కనుగొనకుండానే రిచర్డ్ నిక్సన్ నవంబర్‌లో తిరిగి అమెరికాకు ప్రెసిడెంట్‌గా ఎన్నికకాగల అవకాశం వున్నందున మరొక నాల్గు సంవత్సరాల పాటు యుద్ధం కొనసాగించడంకన్నా ఉత్తర వియత్నాంకు మార్గం లేదని కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'నాన్ దాన్' ఎడిటర్ పేర్కొన్నారు.

అమెరికా యుద్ధ వ్యతిరేకోద్యమానికి చెందిన నల్గురు ఉత్తర వియత్నాం రాగా ఆ పత్రిక ఎడిటర్ వారితో అలా అన్నారు.

అగ్రగామి దళాలకు ఆయుధాలు, వాహనాలకు ఇంధనం సమకూర్చకుండా విరోధించే సంకల్పంతో అమెరికన్ వైమానిక, నౌకా దళాలను దెబ్బ తీయగిరిగినట్టు తాము భావించినట్టు ఆయన చెప్పారు.

"మా లక్ష్యాలను సాధించుతాం" అని ఆ పత్రిక ఎడిటర్ వివరించారు.

"యుద్ధం సమసిపోగలదని మేము అనుకోలేం. ప్రెసిడెంట్ సలహాదారు కిసింజర్‌తో 17 సార్లు సమావేశం జరిగినా కూడా నిక్సన్ ధోరణి మారుతున్నట్టు సూచనలేమీ కనిపించలేదు.

"శాంతికి అవకాశాలు ఇప్పుడు ప్రస్ఫుటంగా వున్నాయి. అయితే వచ్చే ఎన్నికలలో నిక్సన్ విజయం సాధించితే వియత్నాం సమస్యకు పరిష్కారాన్ని ఆంగీకరించడు" అని కూడా ఆయన పేర్కొన్నారు.

ఉత్తర వియత్నాంకు అనుకూలమైన రాజకీయ పరిస్థితి నిక్సన్ ఓటమి మాత్రమే నని ఆ పత్రిక ఎడిటర్ అన్నారు.

డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి మెక్‌గవర్న్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైతే వెంటనే "అమెరికన్ యుద్ధ ఖైదీలతో మొదటి జట్టును విడుదల చేయగలం" అని ఆయన పేర్కొన్నారు.

అంతేగాక 90 రోజులలోగా ఉభయ పక్షాలు సమస్యలను పరిష్కరించగలవని, కడపటి అమెరికన్ సైనికుడు వెళ్ళగానే విడుదల కాగలదని నాన్‌దాన్ ఎడిటర్ పేర్కొన్నారు.

ఒకవేళ మెక్‌గవర్న్ ఓడిపోయినా కూడా ఆయన తలపెట్టిన వియత్నాం యుద్ధ వ్యతిరేకోద్యమానికి మద్దతు వుంటుందని, నిక్సన్ నాల్గు సంవత్సరాలు మాత్రమే విజయం సాధించగలడని, వైస్ ప్రెసిడెంట్ అగ్న్యూ మాత్రం అధికారంలోకి రారని పత్రిక ఎడిటర్ ఠంగ్ అన్నారు.

రాష్ట్ర లలితకళా అకాడమీ చిత్రకళా ప్రదర్శనం

హైదరాబాద్‌లో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమీ, ఎన్‌కౌంటర్ చిత్రకళా ప్రదర్శనకు నిన్న సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్ లో కంపెనీ చైర్మన్ శ్రీ ఎ.ఎం. లాల్ ప్రారంభోత్సవం చేశారు.

ఇందులో 41 మంది చిత్రకారులు చిత్రించిన 76 చిత్రాలు ప్రదర్శించారు. వాటిలో పది చిత్రాలను ఒక్కొక్కటికి 500 రూపాయల చొప్పున పారితోషికం ఇచ్చారు.

అకాడెమీ గౌరవ కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. గుప్తా నిర్వహణ బహుకరగా, గౌరవ కోశాధికారి ఎన్. మధుసూదన్ అహమ్మద్ వందన సమర్పణ చేశారు.

నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రుల పర్యటన

దుర్భిక్ష పరిస్థితి గురించి అధికారులతో చర్చలు

నల్లగొండ, సెప్టెంబర్ 24 —రాష్ట్ర సాంఘిక సంక్షేమం మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి శ్రీ పి.హెచ్. దేవానందరావు ఈ నెల 17, 18, తేదీలలో నల్లగొండ జిల్లాను సందర్శించి, జిల్లా అధికారులు, అనధికారులతో జిల్లాలో దుర్భిక్ష పరిస్థితుల గురించి చర్చలు జరిపారు.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావును శాసనసభ్యులు కుమారి కమలాదేవి, ఎడ్ల గోపాలయ్య కలుసుకొని నల్లగొండజిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు కొనసాగించడానికి వీలుగా జిల్లాకు అదనపు నిధులు మంజూరుచేయటం చూడాలని కోరారు.

మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఏ.పి.సి. కార్యదర్శి శ్రీ చక్రపాణితో కలసి నర్సికల్, సూర్యాపేటప్రాంతాలలో పర్యటించి అయా ప్రాంతాల ప్రజలు సమర్పించిన విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. వారు విజ్ఞాపన పత్రాలలో తమ ప్రాంతాలలో కరవు ఎనుక అనుభవిస్తున్న అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు.

మంత్రి దేవానందరావు

టూరిజం శాఖ మంత్రి శ్రీ పి.హెచ్. దేవానందరావు గత 18 వ తేదీన సూర్యాపేట తాలూకాలో పర్యటించి దుర్భిక్ష పరిస్థితి గురించి అధికారులతో సంప్రతింపులు జరిపారు.

నల్లగొండజిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలలో కొనసాగుతున్న సహాయ కార్యక్రమాల పట్ల సంతృప్తి ప్రకటించారు.

అవసరాన్ని బట్టి ఇరిగేషన్ దావులలో పూడికలు తీయించి వాటిని లోతుగా త్రవ్వడానికి రైతులకు రు. 500ల మేరకు టుకాలు పంజూరు చేయాలని అయన ఆర్.డి.ఓ.లు, తహశీల్దారులు సలహా యిచ్చారు.

ఆయన ఆహార సరఫరా విషయంలో ఎదురైన సమస్యల గురించికూడా చర్చలు జరిపారు.

సూర్యాపేట తాలూకాలో గ్రామీణ విద్యుదీకరణ క్రమంగా ఫ్లస్టర్ పథకాలు ప్రారంభించాలని. సూర్యాపేట పట్టణానికి నాగార్జునసాగర్ ఎడమ కాలువనీరు సరఫరా అయ్యేటట్టు చూడాలని కాసనసభ్యుడు శ్రీ ఎడ్ల గోపాలయ్య మంత్రి శ్రీ దేవానందరావును కోరారు.

సూర్యాపేట పట్టణంలో మరికొన్ని చౌకదుకాణాలు ఏర్పాటుచేయాలని పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. నరసింహారెడ్డి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్‌కు సభ్యత్వం

(1 వ పేజీ తరువాయి)

యుద్ధ ఖైదీలను ఇంకా విడుదలచేయలేదని అయిన ఆరోపించారు.

ఈ విధంగా పాకిస్తాన్‌ను ఇండియా "బ్లాక్ మెయిల్" చేస్తున్నదని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్‌కు సభ్యత్వానికి అనుకూలంగా జనరల్ అసెంబ్లీ నిర్ణయం కైకొనాలని యుగోస్లావియా ప్రతినిధి మొక్ బోట్ చెప్పారు.

కొరియా సమస్య

కొరియా సమస్యను 1973 వరకు పరిష్కరించరాదని సమితి జనరల్ అసెంబ్లీ నిన్న పెద్ద మెజారిటీతో నిర్ణయించింది.

కొరియానుంచి సమితి శాంతి దళాన్ని తొలగించాన్న ప్రతిపాదనపై చర్చను వచ్చే సమావేశంవరకు వాయిదావేయాలన్న తీర్మానానికి అనుకూలంగా 70 ఓట్లువాగా, 35 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. 21 మంది ఓటింగ్‌లో పాల్గొనలేదు.

జనరల్ అసెంబ్లీ నిర్ణయం దక్షిణ కొరియాకు, బ్రిటన్, జపాన్, అమెరికాలతో సహా దాన్ని బలపరుస్తున్న దేశాలకు ఘన విజయం.

ఆ తర్వాత దక్షిణ కొరియా విదేశాంగ మంత్రి యంగ్ షిక్‌కిమ్ మాట్లాడుతూ, జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ తన ప్రభుత్వం విధానాలు సరియైనవని రుజువు చేసినదన్నారు.

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య జరుగుతున్న చర్చలను వమ్ముచేయవలదని సభ్య దేశాలకు కిమ్ విజ్ఞప్తి చేశారు. ఈ చర్చలు జయప్రదంకాగలవని తాను ఆశిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

దౌర్జన్య చర్యల నిరోధం సమస్య

జనరల్ అసెంబ్లీలో చర్చకు అనుమతి

న్యూయార్క్, సెప్టెంబర్ 24— అంతర్జాతీయ దౌర్జన్య చర్యలు నిరోధానికి సంబంధించిన సమస్యను ఐక్యరాజ్య సమితి పరిశీలించడానికి అవకాశంకల్పించే కృషికి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డ్‌హీం విజయం లభించింది.

ఈ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చించడానికి జనరల్ అసెంబ్లీ అధికారం ఇచ్చింది. ఇజ్రాయిల్, పారీ అరేబియాల సరళనలను ఆమోదించిన తరువాత ఈ అంశాన్ని జనరల్ అసెంబ్లీ అధికారం లభించింది.

ఈ సమస్యను జనరల్ అసెంబ్లీ చర్చించేటప్పుడు సభ్యులు మూడవసారి అనుకూలంగా 66 ఓట్లు, వ్యతిరేకంగా 27 ఓట్లు లభించినవి. 31 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ ఆమోదం ఫలితంగా కర్ట్‌వాల్డ్‌హీం ప్రతిష్ఠ నిలిచింది.

మరి పదేళ్ళలో బ్యాటరీలతో నడిచే కార్ల నిర్మాణం

చికాగో, సెప్టెంబర్ 23— మరి పదేళ్ళలో మోటారుకార్లు నడపడానికి ఇప్పటిలాగా పెట్రోలుకి బదులు కరెంటు ఉపయోగించే అవకాశం కనపడుతున్నది.

అమెరికాలో ఆర్గాన్ నేషనల్ లేబరేటరీ (చికాగో)లో కొత్తరకం లిథియం – సల్ఫయిడ్ బ్యాటరీలను పరీక్షిస్తున్నారు. రెండు కారణాల చేత కార్లకు విద్యుచ్ఛక్తివినియోగం లాభకరమై అవుతుంది. పెట్రోలుతో పనిచేసే ఇంజన్లు వాతావరణాన్ని చాలా మలినపరుస్తున్నాయి. మరొకటి: రానురాను పెట్రోలు చాలినంత దొరకకుండాపోయే పరిస్థితి ఏర్పడవచ్చు.

అమెరికా అణుశక్తి కమిషన్ చైర్మన్ జేమ్స్ షెసింజర్ ఈ బ్యాటరీల పరీక్షలు జరిపిస్తున్నారు. విద్యుచ్ఛక్తితో నడిచే కార్లు వేగం ఎక్కువ పోలేపోవుటకు, ఏకబిగిని ఆగకుండా చెప్పాలి దూరం తక్కువ గనుక ఇంతవరకూ ఇవి ఆమోదయోగ్యం కాలేకపోయాయని అయన అంటున్నారు. అవి 150 మైళ్ళదూరం వేగం పోవు. ఏకబిగిన 30 మైళ్ళకంటే పోజాలవు.

అయితే, ఇప్పుడు పరీక్షిస్తున్న ఈ కొత్తరకం బ్యాటరీలు 80 మైళ్ళ దాకా వేగంతో, 150 మైళ్ళ మేరలు 200 మైళ్ళదాకా దూరం ఏకబిగిన వెళ్ళగలవని ఈయన ఆశిస్తున్నారు.

'దేశంలో ఉద్యోగినులు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23— దేశంలో పట్టణ ప్రాంతాలలో ఉద్యోగాలుచేసే ప్రతి అయిదుగురు వనితలకు ఒక శ్రీ దౌ ప్పున, గ్రామీణ ప్రాంతాలలో మగవారు పురుషులకు ఒక శ్రీ చొప్పున ఉద్యోగాలు చేస్తున్నారు.

మొత్తం దేశంలో ఉద్యోగాలుచేసే వారి సంఖ్య 42.1 శాతం వుండగా అందులో 57.12 శాతం పురుషులు. 27.16 శాతం స్త్రీలు.

గ్రామీణ ప్రాంతాలలోని స్త్రీల జనాభాలో 80 శాతం వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ విద్యావిషయక సలహా మండలి సభ్యురాలు శ్రీమతి మీనా స్వామినాథన్ ఈ వివరాలను విశ్వ యువక కేంద్రం ఇక్కడ నిర్వహించిన ఒక గోష్ఠిలో వెల్లడించారు. పార్లమెంట్ సభ్యురాలు శ్రీ అబూఅబ్రహాం అధ్యక్షత వహించారు.

బొంబాయి వద్ద విమాన ప్రమాదం

(1 వ పేజీ తరువాయి)

ఆస్పత్రిలో చేర్చినట్టు అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఈ వార్త వినగానే కేంద్ర పౌరవిమాన యాన శాఖ సెక్రటరీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ శ్రీ ఎస్. నటరాజన్ ఆదివారం సాయంత్రం ఇక్కడ నుంచి బొంబాయి బయలుదేరి, ఎలాగుంటుంది తిరిగి వెనుకకు మరలివచ్చింది.

నేటి మద్రాస్ మెయిల్‌ను, రాయపూర్, విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లో విదేశం, కటక్, తీవ్ర వక స్టేషన్ల మధ్య శుక్రవారం తుపానుకు పెట్రోలు రైలుకు ఢీకొని అర్ధంగా పడిపోవడంతో, నాగపూర్, రాజేపేట, విజయవాడల మీదుగా మళ్ళించవచ్చు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఉత్పాదక శక్తి పెంపుదల

30 లక్షల టన్నుల వరకు సాధ్యమని కేంద్ర మంత్రి శ్రీ మోహన్‌కుమార మంగళం వివరణ

విశాఖపట్టణం, జోన్స్‌పేటలలో నిర్మించనున్న ఉక్కు ఫ్యాక్టరీలో ఒక్కొక్క కర్మాగారం ఉత్పాదకశక్తిని 20 లక్షల నుంచి 30 లక్షల టన్నులకు పెంచవచ్చునని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం నేడిక్కడ అన్నారు.

బోకారో దేశాలు, అమెరికా జపాన్‌తో ఇటీవల సాధించిన సాంకేతికాభివృద్ధిని పరిశీలించిన తరువాత ఫ్లాట్ ఫ్యాక్టరీ శక్తిని ఇది వరకు సంకల్పించిన దానికంటే ఘనపు మీటర్ల నుంచి 3000 నుంచి 3500 ఘనపు మీటర్లకు పెంచాలన్నది అర్థంకావాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్టు అయిన విలేకరులతో అన్నారు.

ఫ్లాట్ ఫర్నేస్ శక్తిని పెంచినట్టయితే ఫ్యాక్టరీ ఉత్పాదక శక్తి 30 లక్షల టన్నులకు పెరుగుతుంది.

దీనికి బదులు నాలుగు వేల నుంచి 5000 ఘనపు మీటర్ల రోదసులు వుంటాయి అనిది మన దేశంలోని కర్మాగారాల ఫ్లాట్ ఫర్నేస్ శక్తిని ఎందుకు పెంచరూదో తెలియడం లేదని మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం వివరించారు.

ఇందువల్ల ఉత్పత్తి ఖర్చుయినా తగ్గుతాయని అయిన అన్నారు.

ఫ్యాక్టరీలు ఏడు సంవత్సరాలలో ఉత్పత్తి ప్రారంభించగలవని సంకల్పించడం జరిగినా అయిదు సంవత్సరాలకు పరిమితం చేయడానికి ఈ ఫ్యాక్టరీలో వసతి అవసరమని అయిన వివరించారు.

ఒక్కొక్క కర్మాగారానికి ఏడెనిమిది వందల కోట్ల రూపాయలు వెచ్చించవలసిందిగా వాటిని నిర్మించడంలో జరిగే అవకాశాలు చేదని స్పష్టం చేశారు.

"కడపటికి, త్వరగా నిర్మించి దానికి నిర్ణయించాయి" అని అయిన ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

ప్రస్తుతం దేశంలో గల అన్ని ఉక్కు కర్మాగారాలను అభివృద్ధి పర్చడానికి కూడా పరిశీలిస్తున్నట్టు అయిన తెలిపారు.

"కాంగ్రెస్‌తో సఖ్యతగా వుంటూనే పోరాడుతాం"

ఉభయ పార్టీల సంబంధాలపై కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి వివరణ

పాట్నా, సెప్టెంబర్ 23— సఖ్యతతో వుంటూ జరిపే పోరాటమే కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల నడుమ వున్న సంబంధమని. సి. పి. ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు పేర్కొన్నారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధుల నడుమ వేళంగా మాట్లాడుతూ శ్రీ రాజేశ్వరరావు గుత్తపెట్టుబడిదారుల సంస్థలు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కాంగ్రెసు జరుపుతున్న పోరాటంలో మాత్రమే తమ పార్టీ సఖ్యతతో వుందని చెప్పారు.

"గుత్తపెట్టుబడిదారులకు కాంగ్రెసు ప్రభుత్వం రాయితీలు ఇవ్వడంలో ఉభయ పార్టీల నడుమ సంఘర్షణ మొదలైంది" అని ఆయన చెప్పారు.

ప్రజాదాహుళ్యం కష్టాలను తగ్గించేందుకు, వారి అత్యవసర అవసరాలను తీర్చేందుకు జరిపే ఆందోళనలో కమ్యూనిస్టుపార్టీతోను, అధ్యుదయ కాంగ్రెసు వాదులతోను చేతులు కలుపవలసినదని. శ్రీ రాజేశ్వరరావు వామపక్ష పార్టీలను, ముఖ్యంగా మార్క్సిస్టు, సోషలిస్టుపార్టీలను విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు వైపు సి. పి. ఐ. మొగ్గుచూపుతున్న అంశంపై ఈ పార్టీలు ఎత్తి చూపారనిని ఆయన చెప్పారు. "ఏ సమస్యను పరిష్కరించడానికికూడా ఇదిలొక్కటి దని చేయడం భావిస్తున్నాము" అని అయిన అన్నారు.

ప్రజా వ్యతిరేక, జాతీయ వ్యతిరేక శక్తులలో అభ్యుదయ కాంగ్రెసు వాదులు సాగిస్తున్న పోరాటంలో వామపక్షాలు చేతులు కలుపడమే సరైన పద్ధతి అని ఆయన అన్నారు.

గుత్తపెట్టుబడిదారులు బ్లాక్ మార్కెటీదారులను వ్యతిరేకంగానే కాకుండా, అమెరికా, చైనా వంటి సామ్రాజ్యవాద శక్తులపై కూడా పోరాడవలసి వుందనే శ్రీ రాజేశ్వరరావు చెప్పారు

అటువంటి పరిస్థితిలో, కాంగ్రెసు వ్యతిరేకత అనే గుడ్డి విధానం సహాయకారిగా వుండబోదు అని ఆయన అన్నారు.

అగ్నేయ రైల్వేలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం

కలకత్తా, సెప్టెంబర్ 24— అగ్నేయ రైల్వేలోని రూర్కెలా–పాంపోష్ సెక్షన్‌లో, బాలేశ్వరానికు 140 కిలోమీటర్ల దూరంలో ఉన్నారు శ్రీరాజుపురం రోడ్ స్టేషన్ల మధ్య ఎట్టలపై వ్యక్తులు ని

సమితిలో బంగ్లా ప్రవేశం సమస్యపట్ల అరబ్ దేశాల వైఖరి?

వీరూట్, సెప్టెంబర్ 23—

ఈ నెలాఖరున కాని, వచ్చే నెలారంభంలో కాని సమితిలో బంగ్లా సభ్యత్వం సమస్య చర్చకు వచ్చినప్పుడు తాము ఏ వైఖరి తీసుకోవాలి. ఎటు ఓటుచేయాలన్న విషయమై త్వరలోనే అరబ్ దేశాల విదేశాంగ మంత్రులు చర్చించనున్నారు. వారిప్పుడు జనరల్ అసెంబ్లీ సమావేశానికై ఇక్కడికి చేరుకున్నారు.

పెక్కు అరబ్ దేశాల ప్రతినిధివర్గాలు సమితిలో బంగ్లా సభ్యత్వానికి అనుకూలంగానే ఓటు చేయగలవని ఇక్కడ లభించిన సమాచారం తెలుపుచున్నది.

అరబ్ లీగ్ సభ్యదేశాలు హెచ్చుభాగం బంగ్లాను గుర్తించడానికి అనుకూలంగా వున్నట్టు లెబనాన్ వర్గాలు తెలిపాయి.

అయితే, బంగ్లాకు సమితిలో సభ్యత్వం లభించినట్టయితే, దానిని గుర్తించడం మరింత సులభం కాగలదని అరబ్ లీగ్ విదేశాంగ మంత్రులు గత వారం కయిరోలో సమావేశం అయినప్పుడు అభిప్రాయాలు వ్యక్తమైనట్టు తెలుస్తున్నది.

తమ దేశాన్ని, బంగ్లాదేశ్‌ను ఎదుర్కొంటున్న పెక్కు అపరిష్కృత సమస్యలు పరిష్కారమయ్యే వరకు త్వరపడి బంగ్లాకు సమితిలో సభ్యత్వం కల్పించడానికి అనుకూలంగా ఓటు చేయవలదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో అరబ్ దేశాలకు, నాన్-అరబ్ దేశాలకు విజ్ఞప్తి చేసినట్టు తెలిసింది.

సౌదీ అరేబియా, జోర్డాన్, ఆల్జీరియా సమితిలో బంగ్లా ప్రవేశాన్ని వ్యతిరేకిస్తున్నాయి. కాని, పాకిస్తాన్‌తో వుంటున్న "నెంటో" కూటం సభ్యదేశాలైన ఇరాన్, టర్కీ, ఇతర నాన్-అరబ్ ముస్లిం దేశాల వైఖరి స్పష్టపడడం లేదు.

పడవ ప్రమాదంలో వందమంది మునక

ఢాకా సమీపాన దుర్ఘటన

ఢాకా, సెప్టెంబర్ 23— ఇక్కడికి ఆగ్నేయంగా 25 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికులతో వెడుతున్న ఒక నాటు పడవ నిన్న ఒక స్టీమరుతో ఢీకొనడంతో వందమందికిపైగా వ్యక్తులు మునిగిపోయి వుండవచ్చునని తెలుస్తున్నది.

మార్క్సిస్టు నాయకుని హత్య

త్రిచూర్‌లో అఘాయిత్యం

త్రిచూర్, సెప్టెంబరు 23— కేరళ మార్క్సిస్టు పార్టీ అగ్ర నాయకుడు శ్రీ అడికోడన్ రాఘవన్‌ను నేటి రాత్రి ప్రొద్దుపోయిన తరువాత కొందరు అజ్ఞాత దుండగులు కత్తితో పొడిచి హత్యచేశారు.

కత్తిపోటు తగిలిన వెంటనే ఆయన మరణించినట్టు పోలీసులు ప్రకటించారు.

మార్క్సిస్టు నాయకుడు రాత్రి 10 గంటల తరువాత పోస్టు ఆఫీసు రోడ్డుపై నడచి వెడుతుండగా కొందరు దుండగులు వెనుకగా వచ్చి అమాంతంగా ఆయనపై బడి, కత్తితో పొడిచి, పారిపోయారని పోలీసులు చెప్పారు.

దుండగులు గబగబా సమీపాన వున్న ఒక హోటల్‌లోకి పరుగుపెట్టడం చూశామని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

అనంతరం పోలీసులు ముగ్గురు వ్యక్తులను కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించారు.

శ్రీ కొల్హాట్‌కర్ దిగ్భ్రాంతి

బొంబాయి, సెప్టెంబర్ 23— శ్రీ రాఘవన్ మృతి పట్ల మార్క్సిస్టు పార్టీ మహారాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ కొల్హాట్‌కర్ దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు వర్కర్లపై బాష్పవాయుప్రయోగం సంఘటన

విజయవాడ సబ్‌కలెక్టర్ ఆఫీసులో 28 వ తేదీన మేజిస్ట్రేటు విచారణ

విజయవాడ, సెప్టెంబరు 23— ఈ నెల 20వ తేదీన కమ్యూనిస్టు కార్యకర్తలు కొందరు విజయవాడ ఆర్. డి. ఓ. ఆఫీసులోకి బొరబడడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిపై జరిపిన బాష్పవాయు ప్రయోగం సంఘటనపై మేజిస్ట్రేట్ విచారణ 28వ తేదీ ఉదయం 10-30 గంటలకు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుంది.

పై సంఘటనను స్వయంగా చూసిన వారు, లేదా ఆ పరిస్థితులను పూర్తిగా ఎరిగినవారు విచారణకు హాజరై సాక్ష్యం ఇవ్వవచ్చు.

వంశధార నదికి వరదలు

శ్రీకాకుళం జిల్లాలో పెక్కు గ్రామాలు జలమయమైనట్టు కలెక్టర్ ప్రకటన

విశాఖపట్టణం, సెప్టెంబర్ 23—

రాష్ట్రంలో ఒక ప్రక్క అనావృష్టి పరిస్థితి మహోగ్రరూపం ధరించగా, ఒక్క శ్రీకాకుళం జిల్లాలో మాత్రమే వంశధార నదిపొంగి ప్రమాదకర పరిస్థితి తెచ్చిపెట్టింది. పదిహేను గ్రామాలకు మునిగిపోయే ప్రమాదం ఏర్పడినట్టు, ప్రజల రక్షణకు ఢిల్లీ నుంచి కూడా రక్షణ బృందాలను పిలిపిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ నేడు ప్రకటించారు.

శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదికి పెద్దవిస్తున వరదలు రావడంతో 15 వేల మంది జనాభా గల సుమారు 16 గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఏర్పడిందని జిల్లా కలెక్టరు శ్రీ పురుషోత్తమ నాయుడు ప్రకటన చేశాడు.

తూర్పు మండలం నౌకాదళం, రక్షణ దళాలతో పాటు ఢిల్లీ నుంచి కూడా రక్షణ శాఖ బృందాలను పంపిస్తున్నారు.

ఆ బృందాలు విశాఖపట్టణం చేరుకోంటాయి. అటు తరువాత ఆ బృందాలను శ్రీకాకుళం జిల్లాకు తరలిస్తారు.

వంశధార నది ఒరిస్సాలోని గుణుపూర్ నుంచి శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశిస్తుంది

నేటి మధ్యాహ్నం వరద నీటి మట్టం అయిదడుగుల నుంచి అకస్మికంగా ఆరు అడుగులకు పెరగడంతో హిరమండలం సబ్ తాలూకాకు ప్రమాదం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

ఈ సబ్ తాలూకాలోని గ్రామాలకు గల రోడ్లన్నీ తెగిపోవడంతో సహాయక బృందాలు అక్కడకు చేరడం దుస్తరమైందని అయిన అన్నారు.

మత్స్యకారులను ఏడవలు, లారీలలో ముంపుకు గురైన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు తొడ్పడే నిమిత్తం తరలించినట్టు శ్రీపురుషోత్తమ నాయుడు తెలియజేశారు.

జిల్లా వైద్య శాఖాధికారి, డాక్టర్లు, సిబ్బందితో, మందులతో ఆ ప్రాంతాలకు హుటాహుటిగా వెళ్ళారు.

రెండవ తుపానువల్ల పెద్ద నష్టం కలుగక పోయినా వరదలవల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని అన్నాడు.

ఒరిస్సాలో బీభత్సం

నిన్న వచ్చిన తుపానువల్ల, ఒరిస్సాలోని గంజాం, పూరి, కోరాపుట్ జిల్లాలలో వరదల వల్ల 15 వేల మంది పైగా కష్ట నష్టాలకు గురైనట్టు నేడిక్కడికి అందిన అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఆ ప్రాంతాలలో అత్యవసర ప్రాతిపదికపై సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది.

కోరాపుట్ జిల్లాలోని గుణుపూర్ పట్టణం, గంజాం పూరి జిల్లాలలో రవీనం 15 గ్రామాలు నీటమునిగినట్టుకూడా వర్తమానం అందింది.

దెబ్బతిన్న ప్రాంతాలలో వార్తా సౌకర్యాలు విచ్ఛిన్నమైనాయి.

నిన్న 250 మిల్లిమీటర్ల వర్షం పడడంతో గోరాహట్, బహుధా, భాగి నదులు పొంగి పొరలిపోతున్నాయి. అందువల్ల చాలా గ్రామాలు నీట మునిగినాయి.

పూరి, గంజాం జిల్లాలలోని చిలక సరస్సులోకి సముద్రం నీరు ప్రవేశించి పొంగి పొవడంతో పెక్కు గ్రామాలు జలాశయాలైనాయి.

నిజాయితీతో కరవు నివారణ పనుల అమలు

కడప అధికారుల సమావేశంలో మంత్రి శ్రీ బసిరెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 24— కడప జిల్లాలో దుర్భిక్షం తీవ్రంగా వుందని. అందుచేత సహాయ పథకాలు సరైన సమయంలో విజయవంతంగా అమలుపరచడానికి కృషి చేయాలని మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇక్కడి పరిషత్తు హాలులో జరిగిన సమితి, ఆర్. డి. ఓ. తహసిల్దారు ఇతర అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ప్రజలలో ఏర్పడిన విరాశను కొందరు ప్రభుత్వ అధికారులు తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్టు తమకు రిపోర్టులు అందాయని, ప్రభుత్వం అట్టి అధికారులపై తీవ్రంగా దుర్యోధన తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

ప్రజలకు అధికారులు సహకరించి, నిజాయితీతో కృషిచేయాలని ఆయన అధికారులకు సూచించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి కూడా ప్రసంగించారు. కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు.

సాయంత్రం మంత్రి చింతకొమ్మదిన్నె గ్రామంలో 63 వేల వ్యయంతో నిర్మించిన హరిజనకాలనీకి ప్రారంభోత్సవం చేశారు.

25 న బందరులో కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశం

బందరు, సెప్టెంబర్ 23— కృష్ణా జిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ సభ్యులు బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షుల అత్యవసర సమావేశం 25 వ తేదీ ఆదివారం పది గంటలకు బందరులో జిల్లా కాంగ్రెసు ఆఫీసులో జరుగుతుందని జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. సూర్యప్రకాశరావు ప్రకటించారు.

పి. సి. సి. కార్యదర్శి శ్రీ చక్రపాణి పాల్గొంటారు.

శ్రీ భగవాన్‌దాస్ ఏకు పాడి గేదెలను పంచిపెట్టారు. ఒక్కొక్క గేదెను విలువ రు. 1500 లు. ఈ ఋణాలను స్టేట్ బ్యాంకి అందజేసింది.

27 మంది గీత హరిజనులు, పేదలకు వెయ్యి రూపాయల చొప్పున ఖరీదుచేసే 27 పాడి గేదెలను కూడా పంపకం చేశారు.

సన్నకారు రైతుల అభివృద్ధి పథకం ఏజన్సీ చేపట్టిన పశు సంపర్క కార్యక్రమాలను గురించి ఏజన్సీ ప్రాజెక్టు అధికారి శ్రీ గోవిందరాజన్, కలెక్టరు శ్రీ పురుషోత్తమనాయుడు శ్రీ దాస్‌కు వివరించారు.

శ్రీకాకుళం జిల్లాలో దుర్భిక్ష నివారణకు 75 లక్షలు

తుపాను బాధితులకు అయిదు లక్షలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, సెప్టెంబర్ 24—

శ్రీకాకుళం జిల్లాకు దుర్భిక్ష నివారణ చర్యలకు 75 లక్షలు, తుపాను బాధితుల సహాయానికి అయిదు లక్షలు ఇవ్వనున్నట్టు రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎన్. భగవాన్‌దాస్ మొన్న ఇక్కడ జరిగిన జిల్లా అధికారుల, అనధికారుల సమావేశంలో తెలియజేశారు.

అయితే ఋణాలుగా ఇచ్చే సొమ్ము దీనిలో చేరదని అయిన తెలియచేశారు.

తుపానులో ఇప్పు కోల్పోయినవారికిచ్చే సహాయాన్ని రూపై రూపాయలనుంచి పందికి పెంచవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయగలనని శ్రీ దాస్ చెప్పారు.

వ్యవసాయ పనుల పరమ్మతులకు, ఉపాధి కల్పించే పథకాలకు కరవు సహాయక కార్యక్రమాలలో ముందు ప్రాధాన్యమిచ్చి ప్రారంభింపడం జరుగుతుందని అయిన చెప్పారు.

జిల్లా అంతటా నాట్లుపేసినప్పటికీ ఇంకా వర్షాలు కురిసినప్పుడే పంటలు దక్కుతాయని అయిన అన్నారు. మైనర్ ఇరిగేషన్ పనులులేక, ఉత్పత్తి పనులందు అవకాశం లేనిపోట్ల రోడ్లు పనులు. చేపడతామని అయిన చెప్పారు. ఆహారధాన్యాల సరఫరా పెంచడానికి తప్పక కృషి చేయగలనని అయిన హామీ ఇచ్చారు.

దుర్భిక్ష నివారణ చర్యలక్రింద ఉద్యానం చెరువుల మరమ్మతులు చేపట్టాలని మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు సూచించారు.

ఇటీవలి తుపాను దృష్ట్యా ఋణాల వసూళ్ళను వాయిదా వేయాలన్ని ఉద్యానం రైతులు కోర్కెను శ్రీదాస్ ఆంగీకరించారు. అధికారులు, అనధికారులు కలసి దుర్భిక్ష, తుపాను సహాయక కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

97 లక్షల రూపాయల వ్యయంతో ఇరిగేషన్ పథకాలు చేపట్టినట్టు జిల్లా కలెక్టరు శ్రీ పురుషోత్తమ నాయుడు తెలియచేశారు. బలహీనవర్గాలకు ప్రయోజనం చేకూర్చే పథకాలకు ప్రాధాన్యత నిస్తున్నట్టు అయిన చెప్పారు.

తదుపరి ప్రాంతాలలో దుర్భిక్ష పరిస్థితుల గురించి శ్రీయుతులు టి. రాజగోపాలరావు, లచ్చన్న, పరశురామనాయుడు, ఎ. ఆర్. ఖాన్, ఎం. తులసీదాస్, లోకనాథం, నరసయ్య, శ్రీరామమూర్తి, సరోజనమ్మ, రాజశేఖరం, వి. ఎస్. కొప్పు ప్రభృతులు వివరించారు.

ఎరువులు లభ్యం కావడలేదని, ప్రభుత్వం ఎరువులను అందజేసి, అధికోత్పత్తికి సహాయపడాలని వారు కోరారు.

మంత్రులు శ్రీ లక్ష్మణదాసు, శ్రీ సూర్యనారాయణరాజు మొన్న కంచిలి, ఇచ్ఛాపురం, రాజాపురం, కవిటి బొర్రివంక, వరకముజీర్యపురం, జాళ్ళతంపర గ్రామాలలో పర్యటించి తుపానువల్ల నష్టపోయిన పొట్లను పరిశీలించారు.

మంత్రులు ఇచ్ఛాపురం సమితి కార్యాలయాన్ని సందర్శించారు.

తుపానుమూలంగా దెబ్బతిన్న కొబ్బరి చెట్లు మరి రెండేళ్ళవరకు ఫలసాయం ఇప్పటి గనుక ఋణాల వసూళ్ళు వాయిదా వేయాలని రైతులు శ్రీ పి. మోహనరావు, ఇతరులు మంత్రులను అభ్యర్థించారు.

రెండు వేల ఎకరాలకు వ్యవసాయ ఆధారమైన పనులుంగొడ్డే మైనర్ ఇరిగేషన్ పనులను తక్షణం మరమ్మతు చేయాలని జాళ్ళతంపర రైతులు మంత్రులను కోరారు.

పొంపటలో ఇంకా నీటమునిగివున్న చాలా భూములను మంత్రులు పరిశీలించారు.

ఆహార ధాన్యాలు సరఫరా చేయవలసిందిగా పెక్కుమంది మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

దుర్భిక్షాన్ని, తుపానుపరిస్థితులను ప్రజలు ధైర్యంగా ఎదుర్కొనాలని మంత్రులు పాతపట్నంలో జరిగిన బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు. మంత్రులు గొవ్వలి, పవర, కోపల, పసుందన, కొరువజాడ, తంపమాదల, సారవోట గ్రామాలలోకూడా పర్యటించారు.

పెద్దపాడు గ్రామంలో ఏడుగురు చిన్న రైతులకు రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యులు శ్రీ భగవాన్‌దాస్ ఏడు పాడి గేదెలను అందజేశారు.

నిజాయితీతో కరవు నివారణ పనులు అమలు

కడప అధికారుల సమావేశంలో మంత్రి శ్రీ బసిరెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 24— కడప జిల్లాలో దుర్భిక్షం తీవ్రంగా వుందని. అందుచేత సహాయ పథకాలు సరైన సమయంలో విజయవంతంగా అమలుపరచడానికి కృషి చేయాలని మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇక్కడి పరిషత్తు హాలులో జరిగిన సమితి, ఆర్. డి. ఓ. తహసిల్దారు ఇతర అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ప్రజలలో ఏర్పడిన విరాశను కొందరు ప్రభుత్వ అధికారులు తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నట్టు తమకు రిపోర్టులు అందాయని, ప్రభుత్వం అట్టి అధికారులపై తీవ్రంగా దుర్యోధన తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

ప్రజలకు అధికారులు సహకరించి, నిజాయితీతో కృషిచేయాలని ఆయన అధికారులకు సూచించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి కూడా ప్రసంగించారు. కలెక్టర్ శ్రీ వి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు.

సాయంత్రం మంత్రి చింతకొమ్మదిన్నె గ్రామంలో 63 వేల వ్యయంతో నిర్మించిన హరిజనకాలనీకి ప్రారంభోత్సవం చేశారు.

రాజ్యాంగ నిర్ణయ సభగా పాక్ నేషనల్ అసెంబ్లీ అవతరణ : శాసనసభలో స్పీకర్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

పాకిస్తాన్ జాతీయ శాసనసభ రాజ్యాంగ నిర్ణయ సభగా నేడు రూపాంతరం చెందినట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

ఈ మేరకు పాకిస్తాన్ అధ్యక్షుడు జారీ చేసిన ఉత్తరువును అసెంబ్లీలో స్పీకర్ చౌధురి షజల్ ఎలాహి చదివారు.

నేటి నుంచి ఇది రాజ్యాంగ నిర్ణయ సభ హోదాలో సమావేశం అవుతూ వుంటుంది.

"వదంతుల దేశం పాకిస్తాన్"

ప్రెసిడెంట్ భుట్టో వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్23—పాకిస్తాన్‌ను వదంతుల దేశంగా ప్రెసిడెంట్‌భుట్టో అభివర్ణించారు. వదంతులు లేకుండా పాకిస్తాన్‌లో ఒక్క రోజుకూడవదని ఆయనఅన్నారు.తాను తిరిగి వెళ్ళాకపోతున్నట్టు తాజాగా ఒక వదంతి లేచిందని శ్రీ భుట్టో చెప్పినట్టు కరాచీ వార్తా పత్రిక పేర్కొన్నది.

కరాచీలో వాణిజ్యమండలి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో, తాను వెళ్ళాడిన 20 సంవత్సరాల పిదప, తిరిగి వెళ్ళిచేసుకోబోతున్నట్టు వదంతి ప్రబలిందని చెప్పాడు. "ఈ వదంతి నిజమవ్వాలని నేను కోరుకున్నాను" అన్నారాయన నవ్వుతూ.

"ఇంతకీ ఇందులో నీతి ఏమిటంటే, షిప్పింగ్, టెక్స్‌టైల్, కాగితం, పరిశ్రమలను ప్రభుత్వం జాతీయం చేయబోతున్నదనే వదంతులను పారిశ్రామిక వేత్తలు, వర్తకులు పెడచెవిన పెట్టి, దేశంలోనే పారిశ్రామికోత్పత్తులను దెబ్బ తీయడానికి ఇలాంటి వదంతులను సృష్టిస్తుంటారు" అని శ్రీ భుట్టో హెచ్చరించారు.

ఇండియా-పాకిస్తాన్ దౌత్య సంబంధాలు

పునరుద్ధరణకు చర్యలు ప్రారంభమయ్యే అవకాశం: నేషనల్ అసెంబ్లీలో సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—

"దౌత్య సంబంధాల పునరుద్ధరణకు గల అవకాశాల గురించి చర్చించేందుకు" పాకిస్తాన్, ఇండియాలు "ఒక్కొక్క అడుగే ముందుకు వేయవలసి వుంటుంది" అని నేడు పాకిస్తాన్ జాతీయ శాసన సభలో విద్యా మంత్రి శ్రీ అబ్దుల్ హఫీజ్ పీర్జాదా చెప్పారు.

విదేశాంగ మంత్రి తరపున ఆయన విద్యా మంత్రి సభ్యులకు ఈ విషయం చెప్పారు.

పాకిస్తాన్ దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకోవలసిన దేశాలలో మిగిలివున్న దేశం ఒక్క ఇండియాయేనని ఆయన తెలిపారు.

బంగ్లాదేశ్ అవతరించిన మొదటి దినాలలో దానిని గుర్తించిన దేశాలతో పాకిస్తాన్ దౌత్య సంబంధాలు తెలియచేసుకుంది. అయితే, క్రమంగా వాటిని పునరుద్ధరించుకుంది.

దౌత్య సంబంధాల పునరుద్ధరణ సమస్య ఇండియా, పాకిస్తాన్ అధికారులు చర్చించనున్నారని ఆయన అన్నారు. అయితే, సేనల ఉపసంహరణ అనంతరమే ఈ చర్చలు జరుగగలవని అన్నారు.

గుమాస్తాల నిరాహార దీక్షలు

చీరాల, సెప్టెంబరు 24— రాష్ట్రంలో వస్త్ర గుమాస్తాలకు కనీస వేతనాలను నిర్ణయిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసినందుకు నిరసనగా గుమాస్తాలకు నేడు ముడుతున్న జీతాలలో సగానికిసగం తగ్గించబడిన దని, ఇది వ్యాపార యజమానుల సంఘాల వత్తిడికు లొంగి ప్రభుత్వంచేసిన నిర్ణయమనే ఆరోపిస్తూ, అందువల్ల ఈ చట్టాన్ని సవరించనైనా సవరించవలెననీ, లేదా అసలు రద్దు అయినా చేయవలెనని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఈ నెల 25 వ తేదీనుంచి వందల సంఖ్యలో హైదరాబాద్‌లో సెక్రటేరియట్ ముందర రిలే నిరాహారదీక్షను కొనసాగిందానికి నిర్ణయించినట్టు పది ఆదిత్య మంది గుమాస్తాలకు ప్రాతినిధ్యంవహిస్తున్న ఆ సంఘం అధ్యక్షులు శ్రీ కొత్త సత్యనారాయణ విన్నఇక్కడి వెల్లడించారు.

ఆ సందర్భంగా వచ్చే వెల ఒకటవ తేదీన సంఘం మహాసభ. పెద్ద యెత్తున ఊరేగింపు, ప్రదర్శన కూడా జరుగుతుందని అయిన వివరించారు.

ఇండో-పాకిస్తాన్ సఖ్యత కుదరకుండా అమెరికా సమిధ

కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిశిత విమర్శ

శ్రీనగర్, సెప్టెంబర్ 23—

ఉభయ దేశాల మధ్య సఖ్యత కుదరకుండా వుండేందుకు ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య అమెరికా ఇప్పటికీ సమిధలు వేస్తూనే వున్నదని కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకరదయాళ్ శర్మ నేడు ఆరోపించారు.

ఇక్కడికి 42 కిలోమీటర్ల దూరంలో వున్న బ్రాక్ అనే చోట జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ శర్మ ఈ విమర్శ చేశారు.

ఇండియాతో స్నేహంగా వుండడానికి భుట్టో కృషిచేయడం అమెరికాకు ఇష్టం లేనిది అయిన అన్నారు.

మరొక వైపున అమెరికన్లు, ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా జనసంఘాన్ని రెచ్చగొడుతున్నారని శ్రీ శర్మ ఆరోపించాడు.

ఏది ఏమైనా, ఉపఖండంలో శాంతిస్థాపనకు జరిగే ప్రయత్నాలు కూడా జయప్రదం కాగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన 70 కోట్ల ప్రజలు ప్రపంచంలో మనశాంతిని పాదుకొల్పగలరని ఆయన అన్నారు.

టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి 30 లక్షలు

రాష్ట్రంలో ఇప్పటికి ఖర్చు చేసినట్టు మంత్రి వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 24— భీమునిపట్నం, మంగినపూడి, వాకలేపులను టూరిస్టు కేంద్రాలుగా అభివృద్ధిపరచే పథకాలను రూపొందించామని. ఆర్థిక సహాయం నిమిత్తం కేంద్రాన్ని అభ్యర్థించామని టూరిస్టు మంత్రి శ్రీ దేవానందరావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి ఇప్పటివరకు 30 లక్షలు ఖర్చుచేసినట్టు అయిన పత్రికల వారికి చెప్పారు.

కోపంతో ముక్కు కొరికిన ప్రబుద్ధుడు

గోకినేపల్లి, సెప్టెంబరు 24— ఖమ్మం జిల్లాలో రామన్నపేటలో 14వ తేదీన ఒక రైతు మొక్కజొన్న తోటవద్ద రాత్రి కాపలా వుండగా మరొక రైతు వాలేరు ఆ చేను వద్దకు కండెలకోసం వెళ్ళగా, రైతు కనుగొని వెంబడించాడు. తొందరలో వాలేరు కాలి చెప్పులు పడి వారిపోయాడు.

రైతు ఆ చెప్పులను తీసుకొని గ్రామంలో చెప్పులు కుట్టేవారికి చూపగా, అవి పలానా రైతువద్ద పాలేరుగా పనిచేస్తున్న వ్యక్తివి గుర్తుచెప్పారు. ఆ రైతు నోరు రైతువద్దకు వెళ్ళి మీ పాలేరు చేసిన పని మరచిపోకూడని సంగతి తెలియచెప్పి, తిరిగి మొక్క జొన్న చేను కాపలాకు పెట్టాడు.

ఈ సంగతి పాలేరుకు తెలిసి, రెచ్చిపోయి మా రైతుకు చెప్పి నన్ను అల్లరి పిడతాడా అనే కోపంతో మొక్కజొన్న కండెల తాలూకు రైతు ముక్కును నోటికి అందినంతవరకు తెగివచ్చేదాకా కొరికి, పారిపోయాడు.

రైతును చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చీరాల కాలేజి స్టూడెంట్సు యూనియన్ ప్రారంభోత్సవం

చీరాల, సెప్టెంబరు 24— ఇక్కడి వి. ఆర్. ఎస్. అండ్ ఎ. ఆర్ ఎస్. కాలేజి స్టూడెంట్స్ అసోసియేషన్‌కు మొన్న ప్రారంభోత్సవం జరిగింది. సభకు శ్రీ తుమ్మపాటి కుటుంబరావు అధ్యక్షత వహించారు. కాపలి జవహర్ భారతి రాజకీయ శాస్త్ర అధ్యాపకుడు శ్రీ కె. వి. రమణారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి కోటేశ్వరావు నేటి రాజకీయ పరిస్థితి, విద్యార్థుల కర్తవ్యాలను గురించి ప్రసంగించారు. తొలుత కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం. జగదీశ్వరరావు ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

పరుచూరు సమితికి గడ్డు రోజులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, సెప్టెంబరు 24—ప్రకాశం జిల్లా చీరాల తాలూకా పరుచూరు సమితిలో గత రెండు నెలలుగా 16 గ్రామాలకు మంచినీటి కొరత ఏర్పడినది.

ఇప్పటికీ చౌక డిపోలను సక్రమంగా ఏర్పాటుచేసి వాటికి నియ్యం ఇచ్చి పరవరా చేయించడం జరుగలేదు.

ప్రభుత్వం పెనుపెంటనే జోక్యం చేసుకుని కరవు నివారణ పనులను ప్రారంభించి నియ్యం దాలినంతగా సరవరా చేయించకపోతే ప్రజలలో విపరీతమైన ఆందోళన ప్రబలే ప్రమాదం వున్నదని మొన్న ఇక్కడ శాసనసభ్యులు శ్రీ మద్దుకూరి నారాయణరావు, సమితి అధ్యక్షులు శ్రీ దొప్పలపూడి సూర్యనారాయణరావు తెలియచేశారు.

వారిద్దరు సంయుక్త ప్రకటన చేస్తూ ఇంకా ఈ కింది విధంగా తెలియజేశారు:

"ప్రకాశంజిల్లాలో పరచూరు సమితి పెనుకబడిన ప్రాంతం వర్షాభావంవల్ల వేసిన పైర్లు పూర్తిగా ఎండిపోయాయి. చిన్న రైతులు, కౌలుదారులు సరిగా అప్పులివ్వడం లేదు.

"రైతులు ఎరువులను సింద్రీ అమోనియా బస్తా వంద రూపాయలకు, యూరియా బస్తా 65 లకు కొనవలసిన దుస్థితి ఏర్పడినది.

"ప్రజలు రోజంతా మంచినీటిని తెచ్చుకోవడానికే కాలం వెళ్ళబుచ్చవలసి వస్తున్నది.

"కరవు నివారణ పనులకింద సమితి అయిదు లక్షలను అడిగితే లక్ష 50 వేలనే ఇవ్వడం దాలా అన్యాయం.

"ఇన్న చౌక డిపోలకు నియ్యం వచ్చి నెల రోజులకు పైగా అయినది.

"ఈ దారుణ పరిస్థితిలో ప్రభుత్వం తగు శ్రద్ధ గైకొని, వెంటనే నియ్యాన్ని సరవరా చేయడంతోపాటు కరవు నివారణ పనుల నిమిత్తం డబ్బునుకూడా పెంచి, ఈ పనులు త్వరితగతిన కొనసాగేటట్టు చూడవలసిందిగా కోరుతున్నాము."

ఖమ్మం 'బంద్'

దుకాణాల సిబ్బంది సంఘం ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబరు 24— మొన్న ఇక్కడి షాప్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన "ఖమ్మం బంద్" జయప్రదంగా జరిగినది.

ఈ సందర్భంగా 'షాప్ ఎంప్లాయిస్' సుమారు 1,500 మందితో పెద్ద ఊరేగింపుగా బయలుదేరి కలెక్టర్‌కు మెమొరాండాన్ని సమర్పించారు.

షాప్ గుమాస్తాల కనీస వేతనాలను నిర్ణయిస్తూ ఇటీవల ప్రభుత్వం చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవలెనని. కార్మిక ప్రతినిధివర్గం ప్రతిపాదించిన వేతనాలను వెంటనే అమలుపరచవలెనని వీరు కోరారు.

1963 షాప్స్, ఎస్టాబ్లిషిమెంట్ చట్టం 40 వ సెక్షన్‌లోని మూడవ నిబంధనను పునస్సమీక్షించవలెనని. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలను కల్పించవలెనని.కూడా వీరు కోరారు.

ఊరేగింపుకు సర్వశ్రీ దారా నరసింహారావు, జి. సత్యనారాయణ, ఎం. ఈశ్వరలింగం, వి. వీరయ్య, జి. కోటిందిరాములు నాయకత్వం వహించారు.

వర్గీకృత ప్రకటన

కావలెను

ఎస్. కె. వి. ఆర్. కళాశాల, అమలాపురం

ఇంగ్లీషులో ఆనర్సుతో లెక్చరర్లు మరియు ఇంగ్లీషు మరియు హిస్టరీలో ట్యూటర్లు కావలయును. అర్హత: 50% మార్కులతో తక్కువ కాకుండా లేదా 11 క్లాసు పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ. ప్రభుత్వ జీతభత్యాలు. పోస్టు తెలుగుమీడియం. దరఖాస్తులు దిగువ సంతకముదారునికి 10.10.1972 తేదీ సాయంత్రం 5.00 గంటలనాటికి లేదా ఆలోపుగా చేరునట్లు పంపాలి. దరఖాస్తు కాపీలు రిజిస్ట్రార్, ఆంధ్రయూనివర్సిటీ

"దుర్భిక్ష నివారణకు ప్రభుత్వం కేటాయించిన సొమ్ము సరిపోదు"

రాయలసీమలో జిల్లాకు 5 కోట్లు చొప్పున ఇవ్వాలని

అభివృద్ధిబోర్డుఅధ్యక్షుడు ఎస్.వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబరు 24— దుర్భిక్ష నివారణ చర్యలకు ప్రభుత్వం రాయలసీమ జిల్లాలలో ఇప్పటి వరకు కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవని, వచ్చే ఏప్రిల్ నెలవరకు దుర్భిక్ష ప్రాంతాల ప్రజల ఉపాధి సౌకర్యాలకు కనీసం జిల్లాకు అయిదు కోట్ల రూపాయల చొప్పున కేటాయించాలని రాయలసీమ అభివృద్ధి బోర్డు చైర్మన్ శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఇక్కడ పత్రికల వారితో అన్నారు.

కూలీలు ఉపాధిలేక, పస్తులుంటున్నారని ఆయన చెప్పారు. ఆహారధాన్యాల ధరలు కొనుగోలు శక్తినిమించి ఏపరితంగా పెరిగిపోయాయని ఆయన అన్నారు. రాయలసీమలో శాశ్వత కరవు నివారణ పథకాలను ముఖ్యమంత్రికి సూచించినట్టు ఆయన తెలియ జేశారు.

మంచినీటి వసతులు కలుగజేయడానికి అవసరమైన పనులు చేపట్టడం, రిగులు తెప్పించడం, పశుగ్రాసం సరఫరా, గ్రామాలలో మరిన్ని చౌక దుకాణాలు, ప్రత్యేక పౌష్టికాహార పథకాల అమలు, పులివెందల కాలవ, పైలవరం ప్రాజెక్టు, గాలేరునిన్నె ప్రాజెక్టువంటి మైనర్ ఇరిగేషన్ దీర్ఘకాలిక పనులు చేపట్టడం, అవసరమని శ్రీసుబ్బయ్య అన్నారు.

సాధ్యమైనంత త్వరలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలని, బోస్లా కమిటీ సిఫారసుల ప్రకారం కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు చెందిన తూర్పు, పడమరకాల్వల ద్వారా కృష్ణానది నీటిని కొంతవరకు పెన్నార్ బేసిన్‌కు మరల్చాలని ఆయన కోరారు.

అందువల్ల కర్నూలు, కడప జిల్లాలలో ఆరు లక్షల ఎకరాలను స్థిరం చేయవచ్చని ఆయన అన్నారు.

ఇన్ని బాధలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలు ఓరిమి వహిస్తున్నారని ఆయన చెప్పారు. రాయలసీమలో దుర్భిక్ష పరిస్థితుల గురించి శాసన ప్రజాశాఖా సంఘం అధ్యక్షులు, ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులకు నివేదిక సమర్పించనున్నట్టు శ్రీ వెంకట సుబ్బయ్య తెలిపారు.

నందికొట్కూరులో ట్రాక్టర్ సర్వీస్ స్టేషన్

వివిధ పంటలు పండే భూములరైతుల ప్రయోజనార్థం నందికొట్కూరులో అగ్రో ఇండస్ట్రీస్ శాఖ ఒక ట్రాక్టరు సర్వీస్ స్టేషన్‌ను నెలకొల్పినట్టు వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు పత్రికల వారికి తెలియజేశారు.

ఈ స్టేషన్‌లో పూర్తి యంత్ర పరికరాలతో అదు ట్రాక్టర్లను వుంచినట్టు ఆయన తెలిపారు. ఇవి రైతులకు అందుబాటులోనే వుంటాయని ఆయన అన్నారు. ఎకరం ప్రాతిపదికపై చార్జీలు వసూలు చేయడానికి అగ్రో ఇండస్ట్రీస్ అంగీకరించినట్టు ఆయన చెప్పారు.

సన్నకారు రైతులకు ఈ సర్వీసు కేంద్రం ప్రయోజనకారి అని ఆయన అన్నారు.

వేమూరుప్రాంతంలో దుర్భిక్షం

శాసన సభ్యులు శ్రీ వెంకట్రావు వివరణ

పొన్నూరు, సెప్టెంబరు 24—గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గంలోని దుర్భిక్ష ప్రాంతాలను పర్యటించి విన్న ఇక్కడకు వచ్చిన శాసన సభ్యుడు శ్రీ యర్లగడ్డ వెంకట్రావు పత్రికలవారితో మాట్లాడుతూ అక్టోబరుదాటితే ధరలు ముఖ్యంగా బియ్యం ధర ఆకాశాన్ని అంటుతున్నందున సామాన్య జనం కొనుక్కోడానికి చాలా బాధపడుతున్నారని చెప్పారు.

మిల్లర్లనుంచి ఫుడ్‌కార్పొరేషన్‌కు ఇచ్చే ధరకు ప్రభుత్వమే చౌకడిపోల ద్వారా ప్రజలకు బియ్యం లభించేటట్టు చేయాలని, కార్పొరేషన్‌లో నిమిత్తమే లేదని ఆయన సూచించారు.

నిలిచిపోయిన పనులు పునఃప్రారంభించి కరువులో బాధపడుతున్నవారికి నిరుద్యోగ సమస్యను నివారణ చేయాలని ఆయన సూచించారు.

డెల్టాప్రాంతప్రజలు విరివిగా పశుగ్రాసం విరాళంగా యివ్వాలని, దుర్భిక్ష ప్రాంతాలలోని పశుసంపదను కాపాడమని రైతులకు విజ్ఞప్తి చేశారు.

దుర్భిక్ష ప్రాంతంగా మెంగల్తూరు సమితి

పరిగణనకు విజ్ఞప్తి

నరసాపురం, సెప్టెంబరు 24—పశ్చిమ గోదావరిజిల్లా మెగల్తూరు పంచాయతీ సమితికి చెందిన 39 పంచాయతీలలోను ఇప్పు నివారణ కార్యక్రమాలను చేపట్టడానికి నిధులను మంజూరు చేయవలసిందిగా జిల్లా కలెక్టరును కోరుతూ మొన్న ఇక్కడ జరిగిన సమితి అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎం. ఎల్. ఎ. శ్రీ గొట్టుముక్కల వెంకన్న, సర్వశ్రీ కోట్ల వెంకటశేషయ్య, అంబే రామచారావు, తాళ్ళూరి కుమారస్వామి, ఆర్. సూర్యనారాయణరాజు, పి. అచ్యుతరామరాజు ప్రభృతులు సమితి ప్రాంతంలోని దుర్భిక్ష పరిస్థితులు, ప్రజల ఇక్కట్లు, కార్మికవర్గ స్థితిగతులు, రైతాంగ ప్రాంత భూములకు నీటి ఎద్దడి, ఆకాశాన్నంటుతున్న ధరల పరిస్థితులను తెలిపి, తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

ప్రతిగ్రామంలోను చౌక బియ్యం డిపోలు తెరిపించవలసిన అవశ్యకత వున్నదని, కరవు నివారణ పనులను కల్పించవలెనని కూడా సమావేశంలో అభిప్రాయం వెల్లడించారు.

1100 కోట్ల ఖర్చుతో శాశ్వత కరవు నివారణ పథకం

రాయలసీమ అభివృద్ధి బోర్డు రూపొందించినట్టు ఉప ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబరు 24— మునిసిపాలిటీల ఆర్థిక వనరులను మెరుగుపరచడానికి ప్రత్యేక అధికారులను నియమిస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలు సరైన సమయంలో జరుగుతాయని ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఇటీవల ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ తనకుచేసిన పౌర సన్మానానికి జవాబిస్తూ చెప్పారు.

రాయలసీమ ప్రణాళిక, అభివృద్ధి బోర్డు కోటి రూపాయలు మంజూరుచేసిందని, అందులో 50 లక్షలు గ్రామీణ విద్యుదీకరణ పథకాలకు, 50 లక్షలు జిల్లా అభివృద్ధికి వినియోగిస్తారని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

రాయలసీమలో 1100 కోట్ల వ్యయంతో శాశ్వత కరవు నివారణ పథకాన్ని ఒకటి రాయలసీమ అభివృద్ధి బోర్డు రూపొందించిందని ఆయన చెప్పారు.

దీనికి కేంద్రం ఆర్థిక సహాయంచేసి, రాయలసీమ ప్రజల ఆర్థిక సాంఘిక పరిస్థితులు మెరుగయ్యేలా చూడాలని ఆయన అన్నారు.

రాయలసీమ జిల్లాలలో ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితులను ఉపముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, కరవు తీవ్రంగా వుందని, రాష్ట్ర ప్రభుత్వం చేయవలసినంత కృషి చేస్తున్నదని అన్నారు.

సన్నాసపథకు శాసనసభ్యులు శ్రీ కె.సుబ్బారావు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ వైస్-చైర్మన్ శ్రీ జి. వెంకటస్వామి ఉపముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ, ప్రొద్దుటూరులో డ్రైనేజి పథకాలకు, మార్కెట్టు నిర్మాణానికి ఎల్. ఐ. సి. ఋణాల్యాయిస్తిచేలా చూడాలని కోరారు.

పెన్నానదిపై కాజ్‌వే నిర్మించాలని శాసన సభ్యులు శ్రీ ఆర్. సీతారామయ్య కోరారు. కమలాపురంవద్ద పాపగ్ని నదిపై వంతెన నిర్మించాలని కూడా కోరారు.

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఎన్. సుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు.

విరాళంగా పశుగ్రాసం

ఆచార్య రంగా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, సెప్టెంబరు 24— దుర్భిక్ష ప్రాంతాలలో వున్న పశువులకు ఎండుగడ్డి, ఇతర పశుగ్రాసం ఈ ప్రాంతాలలోని అయివేరలు అంతకు మించివున్న రైతులు విరాళం రూపంగా ఇవ్వవలెనని, సేవాసంఘాలు, రాజకీయ పార్టీల కార్యకర్తలు వాటిని వసూలుజేసి స్థానిక రెవిన్యూ అధికారులకు తెలుపవలెనని ఆచార్య ఎన్. జి. రంగా మొన్న విజ్ఞప్తి చేశారు.

రెండు, మూడు పశువులతో కాలక్షేపం చేస్తున్న దుర్భిక్ష ప్రాంతాలలో వారికి ఉచితంగా ఈ విధంగా వసూలు చేసిన పశుగ్రాసానికి వెనువెంటనే ఉచిత రవాణా సౌకర్యాలను కల్పించవలసినదిగా జిల్లా కలెక్టర్లను అయన కోరారు.

ఈ "పశు రక్షణ" కార్యక్రమాలలో తహశీల్దార్లు, బి. డి. ఓ. లు సేవాసంఘాలు స్నేహపూర్వకంగా పాల్గొనవలెనని శ్రీరంగా విజ్ఞప్తి చేశారు.

కూలిపని రేటు హెచ్చింపుకు విజ్ఞప్తి

ముత్యాలంపాడు, సెప్టెంబరు 24— ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా బూర్గంపాడు శాసనసభ్యులు శ్రీ కొమరం రామయ్య ఈ కింది విధంగా తెలియచేశారు:

"ప్రభుత్వ పి. డబ్ల్యు. డి. శాఖలోవున్న నిర్దిష్టమైన ఉత్తర్వుల పరిమితి మేరకు వరంగల్ ఇరిగేషన్ సూపరింటెండెంటు ఇంజనీరు ఉత్తర్వులో వరంగల్లు, ఖమ్మం, కరీంనగరం జిల్లాలలోని కొన్ని తాలూకాలలో ఏరియా కాంటం నిర్ణయం చేయబడి పనులు నడుస్తున్నాయి. తదుపరి ప్రభుత్వ ఉత్తర్వు, ప్రభుత్వం మెమోలో సూపరింటెండెంటు వరంగల్లు సర్కిల్ సూపరింటెండెంటు ప్రొసీడింగ్సు ద్వారా వరంగల్లు, ఖమ్మం, కరీంనగరం జిల్లాలలోని కొన్ని తాలూకాలకు 1970 సెప్టెంబరులో ప్రభుత్వం జారీచేసివున్న ఏరియా పరసెంటేజ్‌ను తొలగించివేసినారు.

ఏరియా పరసెంటేజ్‌ను కరవు పరిస్థితులలో తొలగించి వేయడంవలన గ్రామాలలో కరవు నివారణ పనులుచేస్తున్న, చేయిస్తున్న స్థానిక సంస్థలు, కంట్రాక్టర్లు పడుతున్న ఇక్కట్లు వారి సమస్యలు చాల క్లిష్టపరిస్థితులలో పడినాయి.

ప్రభుత్వం మంజూరీచేసిన కరవు నివారణ పనులకు 31-3-1972 వరకు మీటరు మట్టి ఎనికి రు. 1.50లకు తగ్గకుండా రేట్లు ఇస్తూ వచ్చారు. అప్పుడు కంట్రాక్టర్లు కూలీలకు గణానికి రూపాయికి తగ్గకుండా కూలీ చెల్లించారు. ప్రభుత్వం రేట్లు తగ్గించిన నేటి పరిస్థితులలో కూలీలకు కంట్రాక్టర్లు గణానికి 60, 70 పైసలకు మించి రేటు ఇవ్వడం లేదు.

1-4-72 తరువాత బూర్గంపాడు, ఇల్లెందు తాలూకాలు ఏజెన్సీ ప్రాంతాలు కానట్టు, ఈ ఏరియా గ్రామాలలోని పనులకు ఏరియా పరసెంటేజ్ ఇవ్వ నవసరం లేదని ప్రభుత్వం రేట్లు తగ్గించింది.

మంత్రులు, ప్రభుత్వాధికారులు ఇటీవల జరిపిన చర్చలలో ఏజెన్సీ ప్రాంతాలలో, ఫైనల్ ఏరియాలలో పనులపై ఏరియా పరసెంటేజ్ తొలగించిన విషయమై కూడా చర్చ జరిపి, పరసెంటేజ్‌లు పునరుద్ధరణ జరుగవలెనని, తమ ఉద్దేశాలను వెలిబుచ్చారు. కాని, ప్రభుత్వం రేట్లలో మార్పుపై ఉత్తర్వులు ఈనాటివరకు జారీచేయలేదు.

1-4-72 న ప్రభుత్వ రేట్లు ఏజెన్సీ, ఫైనల్ ఏరియాలైన ఇల్లెందు, బూర్గంపాడు తాలూకాలైన 1-2-72 బ మందు వున్న రేటు ఇవ్వనందున కరవు నివారణ పనులు చేయడానికి కంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కొందరు వచ్చినప్పటికి, పనులు మొదలుపెట్టినప్పటికి కూలీలకు గణానికి 60, 70 పైసలకు మించి ఇవ్వడం లేదు.

ప్రభుత్వం సత్వర చర్యలను తీసికొని ఫైనల్, ఏజెన్సీ ప్రాంతాలలో కూలీ ప్రజలకు కనీసం కూలిరేటు గిట్టుబాటుఅయి నేటి దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను."

తగవు తీర్చబోయి ప్రాణాలు పోగొట్టుకున్న విషాద సంఘటన

అనంతపురం జిల్లా గురిపాటిపల్లెలో దుర్ఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— రెండు వర్గాలమధ్య తగవు తీర్చబోయి ఒక వ్యక్తి ప్రాణాలు పోగొట్టుకున్న విషాద సంఘటన ఒకటి అనంతపురం జిల్లాలోని గురిపాటి పల్లె గ్రామంలో గత గురువారంనాడు జరిగినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఎం. పెద్దసుభాన్ ఒకవైపు, పెద్ద నాగయ్య, పెద్ది గురవయ్య రెండవ వైపు పండి అభిప్రాయభేదాలవల్ల తగవులాడుకొంటుండగా, ఆంజనేయులు అనే వ్యక్తి తగవు తీర్చబోయాడట.

పెద్ద సుభాన్ కోపంతో వాడు తుపాకి కాల్చగా ఆంజనేయులు పొత్తి కడుపులో గుండు తగిలి, అదేరోజు రాత్రి కనిగిరి ఆసుపత్రిలో మృతిచెందినట్టు పత్రికాసంపాదకులు పేర్కొనబడింది.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు యాత్ర చేస్తున్నట్టు అధికార కాంగ్రెసు చేస్తున్న ఆరోపణలకు పాత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రవీంద్రవర్మ ఖండించారు.

"గ్రామగ్రామాన చౌక బియ్యం డిపోలు"

కంకిపాడు సమితి కాంగ్రెసు అభ్యర్థన

కంకిపాడు, సెప్టెంబరు 24 — మొన్న కృష్ణాజిల్లా కంకిపాడు సమితి కాంగ్రెసు సర్వసభ్య సమావేశం సమితి కాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ చెన్నుపాటి శేషగిరిరావు అధ్యక్షతన ఇక్కడి గ్రామాలెర్పు ఇంగళాలో జరిగినది.

ఆహారధాన్యాల ధరలు నానాటికి అకాశాన్నంటుతూ, సామాన్యుని కొనుగోలు శక్తికి మించిపోతున్న పరిస్థితిని సమావేశంవారు ప్రభుత్వం దృష్టికితెస్తూ, వారికి ఆహార ధాన్యాలను క్రమంగా చౌకడిపోల ద్వారా గ్రామ గ్రామాన చౌకధరలను అందచేసే ఏర్పాట్లు చేయవలెనని జిల్లా కలెక్టరును, ప్రభుత్వంవారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

సభ్యులకు కార్యదర్శి శ్రీ ఎం. పాండురావు స్వాగతం పలికారు. శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు సమావేశానికి సమగ్రమైన నివేదికను సమర్పించారు.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పిడికిటి మాదవరావు, సమితి కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె. రంగారావు, జిల్లా పరిషత్ సభ్యులు శ్రీమతి చెన్నుపాటి విద్య, పోరంకి పంచాయతీ సర్పంచ్ శ్రీ సిహెచ్. రంగయ్య, సమితి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ రొయ్యూరు వెంకయ్య సమావేశంలో వివిధ విషయాల గురించి ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ కె. వెంకట్రామయ్య అభినందనలతో సమావేశం ముగిసినది.

కృష్ణంశెట్టిపల్లెలో గంజి కేంద్రం

గిద్దలూరు, సెప్టెంబరు 24— ఇక్కడకు మూడు మైళ్ళ దూరానగల కృష్ణంశెట్టిపల్లె గ్రామంలో పంచాయతీ సర్పంచ్ శ్రీ ఎస్. కోటారెడ్డి, గ్రామాధికారులు శ్రీయుతులు రంగారెడ్డి, వెంకటరెడ్డి, పెద్దిశెట్టి, శ్రీ ఎస్. కొండయ్య, వి. చంద్రశేఖర్, పద్దలందరు కలసి గ్రామంలో నిరుపేదల సహాయార్థం గంజికేంద్రాన్ని సంపన్నుల సహాయంతో ప్రారంభించారు. దీనికి డాక్టరు పి. సి. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. దాదాపు మూడు వందలమంది అన్నార్తులు హాజరయారు.

రెవిన్యూ బోర్డు ఆరవ సభ్యునికి నందిగామ ఎం. ఎల్. ఎ. విజ్ఞప్తి

తాలూకాలో దుర్భిక్ష పరిస్థితులను వివరిస్తూ

విజయవాడ, సెప్టెంబరు 24— నందిగామ శాసనసభ్యులు శ్రీ వసంత నాగేశ్వరరావు, నందిగామ సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వెంకటేశ్వరరావు, కంచకచర్ల పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చింతా వెంటటేశ్వరరావు రెవిన్యూబోర్డు ఆరవసభ్యులు శ్రీ ఎస్. కె. నిస్సాకు తమప్రాంతంలోని దుర్భిక్ష పరిస్థితులను వివరిస్తూ విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. అందులో ఈ విధంగా వుంది:

కడవిన మూడేళ్ళుగా నందిగామ ప్రాంతం తీవ్రదుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి, సహాయక చర్యలు అభ్యర్థించాము. కోస్తా జిల్లాలకు 15 లక్షల రూపాయలు ప్రభుత్వం సహాయంగా ఇచ్చినట్టు తెలిసింది. కృష్ణా జిల్లాకు కొద్ది మొత్తం మాత్రమే సహాయం చేశారు. ఇది అన్యాయం. కృష్ణాజిల్లాలో అయిదు పెద్ద తాలూకాలున్నాయి. ఈ అయిదు తాలూకాలు. రాయలసీమ, తెలంగాణాలలోని మెనుకబడిన ప్రాంతాల కన్న కూడా తీవ్ర దుర్భిక్షానికి గురయ్యాయి నడంలో అతిశయోక్తిలేదు. ఈ అయిదింట నందిగామ తాలూకా పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. ఈ తాలూకాలో రెండు సమితులున్నాయి.

"ఈ తాలూకా పశుసంజీవనీ సొమ్మును తిరిగి విభజించి నందిగామ సమితికి రెండు లక్షల 30 వేలు, కంచికచర్ల సమితికి లక్ష యాభై వేలు కేటాయించారు. అ సొమ్ము ఇంతవరకు సమితికి పూర్తిగా అప్పగించలేదు.

అనావృష్టి, ఎటువంటి పనులు లేని కారణంగా వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలకు ఉపాధి లేకుండా పోయింది. పస్తులుండుతున్నారు, వారికి పనులు కల్పించాలి.

ఈ తాలూకాలో శాశ్వత కరవునివారణ పథకాలు చేపట్టాలి, అందులో ఒకటి నాగార్జునసాగర్ ఎడమ కాల్వ నిర్మాణం. దీనివల్ల ప్రస్తుతం ఉపాధి లభిస్తుంది. పెద్ద భూములకు వ్యవసాయ సౌకర్యాలు కలుగచేస్తుంది.

"20 గ్రామాలలో ప్రజలకు మంచినీరు లభించడంలేదు. బావులలోతు త్రవ్వడానికి రిగ్గును పంపించవలసిందిగా కోరుతున్నాము.

తాలూకాలో పశువుల పరిస్థితి హృదయ విదారకంగా వుంది. పశుగ్రాసం కొరత గురించి ఎవరూ పట్టించుకోవడంలేదు. డెల్టా తాలూకాలనుంచి తక్షణం పశుగ్రాసం ఈ ప్రాంతానికి సరఫరా చేయించవలసిందిగా కోరుతున్నాము.

పశువుల యజమానులకు పేద రైతులకు ఋణాలు మంజూరు చేయాలని కూడా కోరుతున్నాము.

పై పరిస్థితుల మూలంగా రైతుల కొనుగోలుశక్తి తగ్గిపోయింది. పశువులు, వ్యవసాయ పరికరాల కొనుగోలుకు వారివద్ద సొమ్ములేదు. ప్రభుత్వంవారికి వ్యవసాయ ఋణాలు ఇవ్వవలెను."

కొయ్యలగూడెం సమితికి లక్షా 80వేలు మంజూరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, సెప్టెంబరు 24— పశ్చిమగోదావరిజిల్లా కొయ్యలగూడెం సమితికి లక్ష 80 వేలు కాంక్షన్‌కాగా డి. 80 వేల మేరకు పనులను ప్రారంభించారని, త్వరలోనే లక్ష రూపాయల విలువ కరవు నివారణ పనులను ప్రారంభింపగలరని, సమితిలో 32 చౌక బియ్యం డిపోలను కాంక్షన్‌కాగా ఇప్పటికి 22 డిపోలను ప్రారంభించారని బి. డి. ఓ. శ్రీ పి. వెంకటస్వామి తెలిపారు.

చీరాలలో సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, సెప్టెంబర్ 24 — ప్రభుత్వం వెనువెంటనే కరవునివారణ పనులు ప్రారంభించి, బియ్యం తదితర ఆహార వస్తువులను సరసమైన ధరలకు పేదవారికి అందజేయవలెనని మొన్నరాత్రి ఇక్కడి అంధ్రరత్న విగ్రహంవద్ద జరిగిన బహిరంగ సభలో పలువురు వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ పెళ్ళకూరి రామచంద్రారెడ్డి, శాసనమండలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు, శ్రీయుతులు ఎన్. రాజగోపాలరావు, షేక్ ఉస్మాన్‌సాహెబ్, ఊటుకూరి యోగీశ్వరరావు సభలో ప్రసంగించారు.

చీరాల తాలూకా జిల్లాలో వెనుకబడిన తాలూకా అని, దీనికి అధికారులు బియ్యం కేటాయింపులు అన్ని తాలూకాలతో పాటుగా ఇవ్వవలెనని సభలో తీర్మానాలను ఆమోదించారు.

ఒక అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, సెప్టెంబరు 24—ప్రకాశం జిల్లా సురభి సంఘం అధ్యక్షులు శ్రీ భుజే రామానాయక్ ఈ కింది విధంగా తెలియచేశారు:

"మార్కాపురం తాలూకాలోనిగిరిజనులు, హరిజనులు ప్రస్తుతం పొరమైన జీవనానికి గురయి తిండిలేక నానా అవస్థల పాలయి ఆకలిచావులకు గురవుతున్నారు.

పశువుల దురవస్థ చెప్పనలవి కాదు. నల్లమల ప్రాంతాలలో కూడా వర్షాభావంచేత గడ్డిలేక బక్కచిక్కి వందలాది పశువులు చనిపోతున్నాయి.

ప్రభుత్వంవారు బొద్దిఆకు, దేవదారు ఆకులు తిని పొట్టపోసుకొంటున్న పేదలకు తక్షణమే కరవు నివారణ పనులను ప్రారంభించి పనిని కల్పించవలెనని, సురభి బహుజాల్ర పాథక సంఘంద్వారా చౌకడిపోలను ఏర్పరచవలెనని, వెయ్యి కుటుంబాలకు గడ్డి అప్పులను ఇప్పించవలెనని, జీవన భృతి ఋణాలను ఇప్పించవలెనని అభ్యర్థిస్తున్నాను."

భీమదేవరపల్లి సమితిలో మంత్రి శ్రీ రాజారాం పర్యటన

హుజూరాబాద్, సెప్టెంబర్ 24— మొన్న కరీంనగరం జిల్లా హుజూరాబాద్ తాలూకా భీమదేవరపల్లి సమితికి చెందిన వలభాపురానికి రాష్ట్ర చేనేత పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ రాజారాం వచ్చారు. గ్రామంలోకి మంచినీటి బావులను, పంచనీటిమడుగు తలకించిన పిదప మంత్రి శ్రీ రాజారాం సభలో మాట్లాడుతూ. ఇటువంటి పరిస్థితిలో ప్రజలు అధైర్యపడకూడదని. ధైర్యంగా రక్షణలను ఎదుర్కోవలెనని తోటి ప్రజలను కూడా ఉన్నంతలో ఆదుకోవలెనని. అకాల మరణ వార్తలు ఆంధ్రప్రదేశ్‌లో వినరాకూడదని అన్నారు.

వార్డుమెంటు సభ్యులు శ్రీ డి.ఎస్. అబ్దుల్‌పూర్‌కర్ ప్రసంగిస్తూ, గ్రామాలలో ఎక్కడ చూచిన పీడులేక వైర్లు ఎండిపోయాయన్నారు.

శాసనసభ్యులు శ్రీ వి. రాజేశ్వరరావు పరిస్థితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీవలెనని మంత్రిని, ఎం.పి.ని కోరారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ కె. ఉమాపతిరావు గ్రామ స్థితిగతులను తెలుపుతూ మంత్రికి మెమొరాండాన్ని సమర్పించారు.

మంత్రి పెంచికల్ పేట, ఎల్కతుర్తి గ్రామాలను కూడా సందర్శించారు.

సమావేశాలలో జిల్లా కలెక్టర్ శ్రీ వి. కె. శ్రీనివాసన్, భీమదేవరపల్లి సమితి అధ్యక్షులు శ్రీ జి. శ్రీరంగారావు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కె. లక్ష్మిరెడ్డి, హుజూరాబాద్ తహశీల్దారు మహమ్మద్ పహబూబ్ అలీ పాల్గొన్నారు.

జాతీయ ఆదర్శ ప్రధానోపాధ్యాయ బహుమతి గ్రహీత శ్రీ అనుమోలు వెంకటస్వామి

వెంటనే పనులు ప్రారంభించకపోతే..

రక్తపాతం తప్పదని శ్రీమతి ఈశ్వరీబాయ్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24—దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను తక్షణం యుద్ధప్రాతిపదికపై చేపట్టకపోతే, రక్తపాతం తప్పదని రిపబ్లికన్ పక్ష శాసనసభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ నిన్న ఇక్కడ హెచ్చరించారు.

నిన్న ఉదయం ఇక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం చాలా నెమ్మదిగా పనిచేస్తున్నదని. ఇంత వరకు పని ప్రారంభింపలేదని ఆమె అన్నారు.

నిజామాబాద్ జిల్లాలోని తన నియోజకవర్గమైన ఎల్లారెడ్డి, మరికొన్ని ఇతర ప్రాంతాలలో పర్యటించి ఆమె ఇక్కడకు తిరిగివచ్చారు. గ్రామీణప్రాంతాలలోనియోజకవర్గ ప్రజలు ఆకులుతింటున్నారని, వ్రస్తుతం ఏర్పాటుచేసిన చౌక డిపోలకు మంచి బియ్యం సప్లయి చేయడంలేదని. పశుగ్రాసం కొరత మరొక సమస్యగా తయారైందని శ్రీమతి ఈశ్వరీబాయ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలవల్ల పరిస్థితిలో మార్పు ఏమీ లేదని. అతి తక్కువ ధరకు పశువులను అమ్ముకొంటున్నారని ఆమె చెప్పారు.

తెగింపు పరిస్థితిలో పేదప్రజలు తమ వస్తువులన్నిటిని అమ్ముకుంటున్నారని చెప్పి, పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలియజేయడానికి, కామారెడ్డిలో ఇంతకు ముందు మూడు వడ్డీ వ్యాపారేవు దుకాణాలు ఉండేవని. ఇప్పుడు 20వరకూ వున్నాయని ఆమె చెప్పారు.

వస్త్రాలు, పాత్రలు, ఇంకా గృహ పరికరాలతోసహా అన్నిటిని ఆ వ్యాపారస్తులు కొంటున్నారని ఆమె అన్నారు.

జిల్లా కలెక్టరు వద్ద, జిల్లా పరిషత్ అధికారులవద్ద విధులు లేకపోవడం వల్ల పైఅధికారులకు తెలియజేయడం మినహా, అవసరమైన అత్యాత కలిగిన వారికి ఏ విధమైన సహాయం వారు చేయలేకపోతున్నారని రిపబ్లికన్ పార్టీ నాయకురాలు చెప్పారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గానికి రెవిన్యూబోర్డు సభ్యుడు, కేంద్ర ఆర్థిక సహాయ మంత్రివర్గం వస్తున్న సమయంలో ఒకటి, రెండు జనమనివారణ పనులు ప్రారంభించి, వెంటనే పూర్తిచేయడం జరిగిందని ఆమె చెప్పారు.

జనగామ సమితిలో పూర్తిగా ఎండిపోయిన ఖరీఫ్ పంటలు

జనగామ, సెప్టెంబరు 24— అనావృష్టి మూలంగా జనగామ సమితిలో ఖరీఫ్‌పంటలు పూర్తిగా ఎండిపోయాయి. బావులకింద సాగుచేసిన భూములలోనే పైర్లు కూడా ఎండిపోయాయి.

దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించిన అనంతరం దుర్భిక్ష సహాయక చర్యలు త్వరగా పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ సిబ్బందిని కోరినట్టు బి. డి. ఓ. శ్రీ ఎం. పాపయ్య తెలిపారు. మంచినీటి సౌకర్యాల వివరాలనుకూడా సేకరించి బావుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయించడం జరిగింది.

వరంగల్లు డి.ఆర్.ఓ కూడా జనగామ సమితిని సందర్శించారు.

అధికారుల బదిలీలు

హైదరాబాద్, సెప్టెంబరు 24— రాష్ట్ర ఇన్‌ఫ్లుయెంజా ప్రెస్ బోర్డుమెంబర్ శ్రీ ఎం. రత్నసభాపతిని ఇన్‌ఫ్లుయెంజా ప్రెస్ అసిస్టెంటు డైరెక్టరుగా తాత్కాలికంగా నియమించారు.

శ్రీ జి. శివచంద్ర ఇండియన్ మెడిసన్, హోమియోపతి డైరెక్టరుగా ఈ నెల 16నుంచి మరి ఆరునెలలు కొనసాగుతారు.

శ్రీ జి. రాజేశ్వరగుప్త ధర్మవరం మునిసిపల్ కమిషనర్‌గా బదిలీ స్వీకరిస్తారు.

శ్రీ సయ్యద్ యూసుఫ్ సాలూరు మునిసిపల్ కమిషనర్‌గాను, శ్రీ శ్రీధరరావు తుని మునిసిపల్ కమిషనర్‌గాను, శ్రీ జి సత్యశ్రీరామ్ ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్‌గాను నియమితులయ్యారు.

రోడ్లు భవనాల శాఖ ఎ

ఎస్. వి. వి. ఎస్. ఎస్. దేవస్థానం

అన్నవరం, తూర్పు గోదావరి జిల్లా.

	ఎస్టిమేటు విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పూర్తిచేయు కాలము
1. దాన్ హాలిచర్ల గ్రామ్ గెస్టుహౌస్ మొదటి భాగంలో 1 (వెయ్యి) పాక్షిల నిర్మాణం	రు. 18,000	రు. 900/-	60 రోజులు

పై పనికి నియమాలు, నిబంధనలు ఆఫీసు అర్.సి.నెం. A5/1133/72. తేది 15-9-1972లో రాయబడినవి విధంగానే వుంటాయి. ఎట్టి మార్పులు వుండవు.

(సం) పి. వెంకటరంగం, బి.ఎ.
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఎక్స్ ఎమర్జన్సీ కమిషన్డ్ ఆఫీసర్సు మరియు షార్ట్ సర్వీసు కమిషన్డ్ ఆఫీసర్లుకొరకు ఎన్ సి సి కమిషన్

వారి రిటైర్డ్ కాలమును పెడరల్ రేటుగా "బి" 1 కంటే తక్కువ కాని EX-ECOs మరియు SSCOs దరఖాస్తు చేయవచ్చును. లోగడనే దరఖాస్తు చేసి వెళ్లని వారుండి వున్నవారు తిరిగి దరఖాస్తు చేయనవసరం లేదు ఉచిత దరఖాస్తు ఫారములు పంపబడు నిమంత్రణలు, మరుతులు.

డి డైరెక్టర్ జనరల్
నేషనల్ కేడెట్ కార్ప్సు (మినిస్టరీ ఆఫ్ డిఫెన్సు)
వెస్టు బ్లాక్ నెం 4, రామకృష్ణాపురం
న్యూఢిల్లీ-22 వారినుండి పొందవచ్చును.

పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు తీసుకొనుటకు ఆఖరు తేది 30.10.1972 అయివున్నది.

davp-72/283



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

తయారీదారులు, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంటు
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.:
మద్రాసు • కోయంబత్తూరు • బెంగుళూరు • సికింద్రాబాద్ • ఎర్నాకులం.

Aries



10 మంచి భారతీయులలో
5 మంచి పల్లె ప్రాంతములలో
నివసిస్తూంటే...

అటువంటి సమయములో మేము వారి యందు హెచ్చు శ్రద్ధ వహిస్తిమి!

అనగా యూకో బ్యాంక్ పెద్ద మార్గముగుండా దేశాంతరమునకు తీసుకుని వెళ్లను దేశ సేవకు మేము హెచ్చు ప్రాముఖ్యత నిస్తాము. వ్యవసాయమునకు, గ్రామసంబంధమైన అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. ఎందువలనంటే, గట్టి గ్రామాంతర పునాదులే బలమైన హిందూ దేశమన్న మాట.

అక్కడే యూకో బ్యాంక్ దేశములోని డబ్బును సద్వినియోగ పరుచు ఉన్నది. ఎక్కడ సూటిగా 80 మంది కంటె ఎక్కువ భారతీయులు నివసిస్తారో అక్కడే లెఖలు వచ్చును.

యుకో నేషనల్ నేషనలైజ్డ్ బ్యాంక్

ప్రజల యొక్క అవసరములను తీర్చుచున్నది.

UCO-8173

Printed and Publishedby K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-10, Editor. : Narla Venkateswara Rao.

హిందూపురంలోని పారిశ్రామిక వాటిక విస్తరణకు చర్యలు

—డిప్యూటీ డైరెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హిందూపురం, సెప్టెంబర్ 24—

అనంతపురం జిల్లా హిందూపురానికి రెండు మైళ్ళ దూరానవున్న పారిశ్రామిక వాటిక విస్తరణకు మరి 20 ఎకరాల స్థలాన్ని సేకరించినట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. వాసుదేవరావు మొన్న ఇక్కడ వెల్లడించారు.

అనంతపురం తర్వాత హిందూపురానికి పరిశ్రమల స్థాపనలో రెండవ స్థానం ఇచ్చామని, జిల్లాలో అనంతపురం, హిందూపురం, గుంతకల్లు, తాడిపత్రి తాలూకాలు లఘు పరిశ్రమల స్థాపనకు ఎన్నికఅయాయని శ్రీ వాసుదేవరావు మొన్న ఇక్కడ జరిగిన సమావేశంలో వివరించారు.

స్థానిక స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన శ్రీ పురుషోత్తం చిన్నగుంటయ్య కళ్యాణ మండిరలో జరిగిన ఈ సమావేశానికి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్, ఇండస్ట్రియలిస్టు శ్రీ ఎం. పి. పి. చలం అధ్యక్షత వహించారు.

చిన్నతరహా పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. అబ్దిద్యా సమస్యను ప్రారంభించారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ సిహెచ్. వి. కె. రాజు రాష్ట్ర ప్రభుత్వం చిన్న పారిశ్రామికవేత్తలకు సాంకేతిక సహాయం, ఋణరూపంగా ధన సహాయం చేయగలదని తెలిపారు.

స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సెక్రటరీ శ్రీరామమూర్తి, కొడిగెనహళ్ళి సమితి అధ్యక్షులు కె. నాగభూషణరెడ్డి, స్థానిక స్టేట్ బ్యాంకి, సిండికేట్ బ్యాంకి శాఖ ప్రతినిధులు కూడా సమస్యలో ప్రసంగించారు.

దొంగల పట్టివేత

హిందూపురం, సెప్టెంబరు 24—పట్టణ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. మోహన్ బాబు తమ సిబ్బంది సహాయంతో అయిదుగురు దొంగలను మొన్న అరెస్టుచేసి వారి వద్దనున్న రు. 1,990 ల విలువచేసే 21 చింతపండు బస్తాలను, రు. 650 ల విలువ చేసే 27 ఇనుప ఊచలను స్వాధీనం చేసుకొన్నారు.

ఆరాధనోత్సవాలు

హిందూపురం, సెప్టెంబరు 24— ఇటీవల మూడు రోజులపాటు స్థానిక శ్రీ నరహరి పీఠపు ఆశ్రమంలో శ్రీ ఇక్కీనృసింహ సద్గురు స్వామి షష్ఠమ ఆరాధనోత్సవాలు జరిగాయి. ఆధ్యాత్మిక సభలకు స్వామి నిత్యానందగిరి అధ్యక్షత వహించారు. పీఠాధిపతులు శ్రీ సింహాద్రిస్వామి, మాతా నిరంజనానందగిరి, స్వామి ప్రబోధానంద ప్రసంగించారు.

పీడిత ప్రజల పట్ల సేవాసంస్థల బాధ్యత

మంత్రి దేవానందరావు విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబర్ 24— స్థానిక జైహింద్ కళ్లజాలీ ఉత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రటూరిజంశాఖ మంత్రి శ్రీ దేవానందరావు సాంఘిక సేవాసంస్థలు పీడిత ప్రజల అవసరాలను అడుకోవడంలో ప్రముఖ పాత్ర వహించవలెనని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి మాట్లాడుతూ నీరును అవిష్కరించారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ కోట రామచంద్రరావు స్వాగతం పలికారు. శ్రీ పువ్వాడ మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు.

గ్రంథాలయ భవనాలు

రాష్ట్ర టూరిజం, గ్రంథాలయాల శాఖ మంత్రి శ్రీ దేవానందరావు ప్రకాశం జర్నలిజం విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలోని ప్రతి గ్రంథాలయం స్వంత భవనంలో వుండేటట్టు చేయడానికి ప్రయత్నించవలెనని ఇందుకు జిల్లా కలెక్టర్లు, మునిసిపాలిటీలవారు కేంద్రీకృత స్థలాలను గ్రంథాలయాలకు కేటాయించవలెనని అన్నారు.

జర్నలిజమ్ ఇన్‌స్టిట్యూట్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎం. రామారావు స్వాగతం పలికారు.

శ్రీ ఎం. శ్రీనివాసరావు చిత్రీకరించిన ప్రకాశం చిత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం గ్రంథాలయోద్యోగుల సర్వీసు మెరుగుపడవలెనన్నారు.

పట్టాభిపురంలో త్రాంచి గ్రంథాలయాన్ని మంత్రి ప్రారంభించారు. శ్రీ చావలి సూర్యనారాయణ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఉమామహేశ్వరరావు స్వాగతం పలికారు.

కవుతరంలో చెడుగుడు పోటీలు

విజయవాడ, సెప్టెంబరు 24— కృష్ణా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల స్థాయిలో చెడుగుడు పోటీలు గుడివాడ తాలూకా కవుతరంలో వచ్చేనెల అయిదవ తేదీనుంచి జరుగుతాయి.

పోటీలలో పాల్గొనదలచినవారు కమిటీ సెక్రటరీకి వచ్చేనెల ఒకటవ తేదీలోగా తమ ఎంట్రీలను పంపవలసి వున్నది.

"ఎట్టి సవాల్‌నైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలి"

తూర్పుమండల నౌకాదళ సభ్యులకు అడ్మిరల్ నందా సలహా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 24— "ఎట్టి సవాల్‌నైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలి"ని భారత నౌకాదళ ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్.ఎం. నందా మొన్న ఇక్కడ పతకాల బహూకరణోత్సవ సందర్భంగా మాట్లాడుతూ నౌకాదళ సభ్యులకు, అధికారులకు సలహా ఇచ్చారు

21 మంది నౌకాదళ సభ్యులకు శ్రీ నందా నావ్‌సేన పతకాలను బహూకరించారు. ఇందులో రెండు చనిపోయిన దళ సభ్యులకు లభించాయి. 22 విశిష్ట సేవా పతకాలను కూడా ఆయన అందజేశారు.

చనిపోయిన లెఫ్టినెంట్ వి.కె. జైన్ తరపున ఆయన తండ్రి, లెఫ్టినెంట్ సమర్ ఆదా తరపున ఆయన పోదుడు ఈ పతకాలను స్వీకరించారు.

తమకు వచ్చిన అవార్డులను గురించి గొప్పలు చెప్పుకోవలదని, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండవలసిందని వారినుంచి దేశం ఎంతో ఆశిస్తోందని శ్రీ నందా సలహా ఇచ్చారు.

నౌకాదళం ప్రాముఖ్యతగురించి గతంలో దేశంలోని ప్రజలకు తెలిసేదికాదని. ఇండో-పాక్ యుద్ధం తరువాత నౌకాదళం ప్రాముఖ్యతను గుర్తించారని ఆయన చెప్పారు. ఇండో-పాక్ యుద్ధం సమయంలో ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు తూర్పు మండల నౌకదళ సభ్యులను, అధికారులను శ్రీ నందా కొనియాడారు.

ఇండో-పాక్ యుద్ధ సమయంలో సహకరించినందుకు పట్టణంలోని ప్రభుత్వ ఉద్యోగులను అడ్మిరల్ నందా అభినందించారు.

విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళం బంగాళాఖాతంలో ప్రధాన స్థావరమని, ఈ స్థావరం అవసరాలను త్వరలోనే తీర్చడం జరుగుతుందని శ్రీ నందా చెప్పారు.

ఇండో-పాక్ యుద్ధం సమయంలో చనిపోయినవారి కుటుంబాలకు ప్రభుత్వం, నౌకాదళం సాధ్యమైన సహాయం చేస్తున్నదని అయన అన్నారు.

తూర్పు మండల నౌకాదాధిపతి వైస్ అడ్మిరల్ ఎస్. కృష్ణన్‌ను, ఇండో-పాక్ యుద్ధ సమయంలో సమర్థవంతంగా పని చేసినందుకు అభినందించారు.

తరువాత విలేకరులతో మాట్లాడుతూ, రక్షణావసరాలను దేశంలోని పరిశ్రమలు తీర్చగలిగేవరకు, నౌకాదళం అభివృద్ధికి విదేశ సాంకేతిక సహాయం అవసరమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మద్రాసువద్ద ఒకటి, కలకత్తావద్ద ఒకటి మరిరెండు నౌకాదళాలను త్వరలో ఏర్పాటు చేయనున్నారని చెప్పడం సరికాదని శ్రీ నందా చెప్పాడు.

మితవాదులు ఓడినా వారి పలుకుబడి తగ్గిపోలేదు

ఎడ్లపాడులో శ్రీ రఘునాథరెడ్డి ప్రసంగం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబరు 24—'ఎన్నికలలో మితవాద శక్తులు ఓడిపోయినా వారి పలుకుబడి క్షీణించలేదు. ఉత్పత్తి సాధనాల జాతీయకరణ, అస్తులపై పరిమితి విధించి, సాంఘిక, ఆర్థికమార్పులకు అనుగుణ్యమైన పథకాల రచనలను తీసుకొనగలిగినప్పుడే వారిని ఓడించగలం" అని కేంద్ర కంపెనీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నరసరావుపేట కాలూకాఎల్లాపాలెంలో మొన్న జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

సభకు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటు జనాబ్ షేక్ సలార్ సాహెబ్ అధ్యక్షత వహించారు.

మంత్రి తమ ప్రసంగంలో రాష్ట్రంలో ఏర్పడిన కరవు పరిస్థితిని వివరించి, "ప్రకృతి కల్పించిన కష్టాలతోపాటు మానవులు కల్పించిన ఇబ్బందులు పరిస్థితులకు ఈ దురవస్థ ఏర్పడింది. సంపద కేంద్రీకరణ, సంపదీ విధానంలోని లోపాలు ఈ పరిస్థితికి కారణం" అని చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు ఫోరం కన్వీనరు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సభలో ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలయినా దేశంలో చాలమందికి నీడ, నీడు, ఉపాధిని కల్పించలేదని, సంపన్న ప్రజాకాక ఫలితాలు ప్రజలకు అందలేదని, దానికి కారణం, కాంగ్రెస్‌లో మితవాద శక్తులు, పెట్టుబడుదారులు ప్రాబల్యమేనని అన్నాడు.

జిల్లా ఫోరం కన్వీనరు శ్రీ ఎస్. పి. రావు ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణల అమలుకు ప్రజల కార్యాచరణకు దిగితేనే ఫలితం సాధ్యమవుతుందన్నాడు.

బ్యాంకుల జాతీయకరణతో అశించిన ఫలితాలను పొందలేకపోయామని, సమన్వయ పరిష్కారాలకి అందోళనలద్వారా ప్రభుత్వ దృష్టికి తేవలెనని, కరవు నివారణ చర్యలకు ప్రభుత్వం ఖర్చుచేసే డబ్బును కంట్రాక్టులు లంచగొండి ఉద్యోగులు కాజేయకుండా చూడవలెనని శ్రీ ఎస్. పి. రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సందాయతీ సర్పంచ్ శ్రీ పోపూరి రాజారావు మంత్రికి విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు

శ్రీ.పి. కోటేశ్వరరావు పొగాకు వ్యాపారాన్ని జాతీయంచేసి, రైతులకు పక్షమమైన ధరను చెల్లించవలె నన్నారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య సమాఖ్య అధ్యక్షులుగా విజయమించబడిన శ్రీ ఎన్. యతిరాజారావు

వ్యవసాయమార్కెటింగ్‌కు 1600 కోట్ల రూపాయలు

అయిదవ ప్రణాళికలో కల్పించనున్నట్టు కేంద్ర మంత్రి శ్రీ ఎ. పి. షిండే ప్రకటన

వాల్మీకినగర్, సెప్టెంబర్ 24—

సహకారరంగం ద్వారా వ్యవసాయ మార్కెటింగ్‌కు అయిదవ ప్రణాళికలో 1600కోట్ల రూపాయల చేరకు సమకూర్చవచ్చునని కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న ఇక్కడ చెప్పారు.

బీహార్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సంస్థ వారు ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ వ్యవసాయోత్పత్తుల సహకార మార్కెటింగ్‌కు నాణ్యత ప్రణాళికా లక్ష్యం 900 కోట్లరూపాయలని చెప్పాడు.

మధ్యదళారీలను తొలగించడం ద్వారా ధరల స్థిరీకరణకు పట్టణ ప్రాంతాలలో సహకార మార్కెటింగ్ సంఘాలను, వినియోగదారుల సహకార సంఘాలకు మధ్య గట్టి సంబంధాలు నెలకొల్పడానికి కృషి జరుగుతున్నదని శ్రీ షిండే చెల్లడించారు.

సహకార ఉద్యమం కొద్ది రాష్ట్రాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించినదని. అయినా అదిఆశించిన విధంగా లేదని ఆయన అన్నారు.

1961 నుంచి తూర్పు రాష్ట్రాలలో వి సహకార సంస్థలకు ప్రత్యేక సహాయం అందజేయడం జరిగినదని. అయినప్పటికి మిగతా దేశంలోపాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందినదని శ్రీ షిండే పేర్కొన్నారు.

గ్రామాలలో అస్పృశ్యత

ఇంకా అమలులో వున్నదని ఉన్నాజిపేట సర్పంచ్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబర్ 24— హరిజనులను గ్రామాలకు దూరంగా వుంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో అస్పృశ్యత ఇంకా అమలు జరుగుతున్నది.

అర్మూర్ తాలూకా భీమగల్ సమితిలోని ఉన్నాజిపేట సర్పంచ్ శ్రీ ఎ. నారాయణ రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారు.

సెప్టెంబర్ 19 వ తేదీన 60 సంవత్సరాల వృద్ధ హరిజన శ్రీ ఉన్నాజిపేటలో చనిపోయింది. గ్రామంలోగుండా శ్మశాన భూమికి ఆమె భౌతికకాయాన్ని ఊరేగింపుగా తీసుకెళ్ళాలని హరిజనులు కోరుకున్నారు. శవాన్ని ఊరేగింపుగా గ్రామంలో గుండా తీసుకెళ్ళడానికి గ్రామస్థులు అంగీకరించలేదు. చివరకు, ఆమె భౌతిక కాయాన్ని శ్మశానికి పొలాలలో గుండా తీసుకెళ్ళవలసి వచ్చిందని శ్రీ నారాయణరెడ్డి తెలియజేశారు.

వచ్చేనెల హైదరాబాద్‌లో క్షయ ఆసుపత్రి ఉద్యోగుల సభ

హైదరాబాద్, సెప్టెంబరు 24— విలేఫర్ ఆసుపత్రి ఆడిటోరియంలో వచ్చేనెల రెండు, మూడు తేదీలలో ఆంధ్రప్రదేశ్ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల ఆసుపత్రి ఉద్యోగుల సమావేశం జరుగుతుంది.

టీ బి స్టాంపుల విక్రయ ఉద్యమాన్ని గవర్నర్ రెండవ తేదీన ప్రారంభిస్తారు. డాక్టర్ కన్వల్‌ఠందర్ అధ్యక్షత వహిస్తారు.

ప్రతి గ్రామానికి ఒక టెలిఫోన్

తంతి-తపాలా శాఖ నూతన లక్ష్యమట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— ప్రతి గ్రామానికి ఒక టెలిఫోన్ అన్నది తంతి-తపాలా శాఖ నూతన లక్ష్యం.

అయితే, ఈ లక్ష్యసాధనకు చాలాకాలం పట్టవచ్చని. దేశంలో అయిదులక్షల గ్రామాలున్నాయని శాఖ అధికారి ఒకరు అన్నారు. ప్రభుత్వానికి వున్న వనరులు స్వల్పమని. ఈ లక్ష్యసాధనకు ప్రారంభ చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు.

గ్రామాలకు ఈ సౌకర్యం కలగాలేదు దానికి దేశం మొత్తంమీద శాతం కేవలం 0.661 అని తెలుస్తున్నది.

కేరళలో 8.08 శాతం గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాలున్నాయి. దేశంలోతెల్లగ్రామాలలో అధిక టెలిఫోన్లు గల రాష్ట్రాలలో ఇది అగ్రగామి.

ఇతర రాష్ట్రాల శాతాలు పైనూరు 2.058. తమిళనాడు 1.542. రాజస్థాన్ 1.16. ఆంధ్రప్రదేశ్ 1.23. మహారాష్ట్ర 0.817. ఈశాన్య రాష్ట్రాలు 0.719. పంజాబ్ 0.554. ఒరిస్సా 0.48. పశ్చిమ బెంగాల్ 0.348. యు.పి. 0.32. ఎం.పి. 0.125 గుజరాత్ 0.94. జమ్మూ. కాశ్మీర్ 0.65. బీహార్ 0.61.

పెదనందిపాడు కాల్వకు నీరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 24— నాగార్జున సాగర్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి. వెంకటేశ్వరరావు మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చాలా ఆదుర్దాగా వేచివున్న పెదనందిపాడు బ్రాంచి కాల్వ మంచి నీటిని 17 వ తేదీన వదలడం జరిగినదని. దీని వలన పెదనందిపాడు, అమరావతి మొదలయిన పది గ్రామాలకు ఈ దుర్భిక్ష పరిస్థితులలో లాభదాయకంగా వుండగలదని తెలిపారు.

ఆంధ్ర ఎపెక్స్ రీవర్స్ సొసైటికి 10 లక్షలు రుణం

మంజూరు చేయడానికి రిజర్వుబ్యాంకు అంగీకారం

విజయవాడ, సెప్టెంబరు 24— ప్రాథమిక సహకార చేనేత సంఘాల నుంచి వస్త్రాల నిల్వలను కొనుగోలు చేసేందుకు విజయవాడ, ఆంధ్ర ఎపెక్స్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటికి రిజర్వు బ్యాంకు పది లక్షల రూపాయల అనపు రుణం మంజూరు చేయడానికి అంగీకరించినట్టు సొసైటీ అధ్యక్షుడు శ్రీ టి. రామ కృష్ణయ్య చెల్లడించారు

రాష్ట్రంలో కరవు వల్ల ఏర్పడిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సొసైటీకి అదనపు రుణం మంజూరు చేయవలసిందని రాష్ట్ర హోండ్‌లూమ్స్ డైరెక్టర్ శ్రీ ఎల్. చూలకొండయ్య రిజర్వు బ్యాంకుకు సిఫార్సు చేశారు.

తిరుచిరాపల్లి, సెప్టెంబర్ 24— మొన్న సాయంత్రం ఇక్కడ బొంబాయిదగ్గర సర్కస్ డేరాలో ఎలెక్ట్రిక్‌షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం జరిగింది. ఒక లక్ష రూపాయల విలువగల ఆస్తి నష్టమైంది. సర్కస్ జంతువులకు మాత్రం నష్టం కలగలేదు.

Tenby Pilot

శ్రేష్టతలో, మన్నికలో
సర్ఫేస్ & ఫ్లడ్
రేంజ్ ఉపకరణములు
ఉత్తమమైనవి.
అంతర్జాతీయంగా
70 సంవత్సరములకుపైగా
ప్రశిద్ధి చెందినవి.
మీ సేవకు టెంబీ డీలర్లు
సర్వదా సిద్ధం.

లెక్కలు కలెక్షన్లతో నడుస్తోంది!
శ్రీకరదర్శకత్వంలో ప్రారంభోత్సవం
గుంటూరు: రంగమహాల్
కాకినాడ: సప్తగిరి A.C.
29.9.72 నుండి
వైభవంగా: జగదాంబాంగణాలు
యువతకు స్ఫూర్తి
జోరూ కా గులామ్

శ్రీకాశవాణి

సెప్టెంబరు 26, మంగళవారం

విజయవాడ

ఉ॥ 7.15 లయవిన్యాసం. 7.45 సంగీత శిక్షణ. 8.20 వి. బి. కనకదుర్గ: వయోలిన్. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 వి. బి. కనకదుర్గ: వయోలిన్. 2.10 ఎర్ హైస్కూల్స్. సా॥ 5.30 హైదరాబాద్ వలె. 6.30 పురాణ కాలక్షేపం (భారతంనుంచి). 6.50 కల్పలత. 7.45 యువభారతి. 9.15 స్పాట్‌లైట్. 9.30 రేడియో సంగీత సమ్మేళన్—క్లాసికల్ కుంజుమణి. వీణ: వేణువు. బాలక్కుడి నారాయణస్వామి: వయోలిన్. దొల్లా వెంకటేశ్వరరావు: మృదంగం. 10.45 రేడియో సంగీత సమ్మేళన్—మహారాజపురం సంతానం. పి. కె. వెంకటరామానుజం: వయోలిన్. పెల్లూరు రామభద్రన్: మృదంగం. కె. ఎం. వైద్యనాథన్: ఘటం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 వి. రాఘవాచారి. 7.45 ఉదయపాట నేర్చుకుందాం. 8.20 విజయవాడవలె. మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు. 12.05 బాల్యగోష్ఠి. టి. చౌడయ్య. వయోలిన్ 1.10 చిత్రసీమ. 2.00 ఫర్ హైస్కూల్స్. సా॥ 5.30 బి రామవాచారి. 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7.45 లలిత సంగీతం: పి నరళ. 8.15 చిత్రసీమ. 8.45 జలుబు, దగ్గుపై కషాయం. సమర్పణ: సిహెచ్. భాస్కరరావు. 9.15 గీతధారతి. 9.30 రేడియో సంగీత సమ్మేళన్ (విజయవాడ వలె)

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 లలిత సంగీతం. 7.50 విద్యార్థి లోకం. 8.25 చిత్రసీమ. 9.00 జ్యోతి భట్టాచార్య: పరోడ్. సా॥ 5.30 హిందుస్థానీ సంగీతం. 6.45 చిత్రసీమ. 6.10 రంగుల తెర-కదంబ కార్యక్రమం. 7.05 కర్ణాటక సంగీతం. 7.50 క్రీడాలోకం 8.25 శాస్త్రీయ సంగీత్. 9.00 నైరంగ్.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 సంగీతామృతం: ఎం. ఎస్. సుబ్బులక్ష్మి. 7.15 మెల్లిశై: ప్రేమ హరి హరన్. 7.45 అలత్తూర్ బ్రోదరుల నాగ్రతం. 9.04 చిత్రగానం. మ॥ 12.04 కవత్తూర్ ఎ. మహాదేవన్. 12.50 మెల్లిశై: అల్.ఎస్. బాలన్. 1.30 చిత్రగానం. 3.04 కె. లలిత: వీణ. సా॥ 5.04 దాసరవ్వాణి. ఆనందపల్లి. 6.45 చిత్రగానం. 8.04 రాగం. తానం. పల్లవి: ఎస్. లక్ష్మీనారాయణన్. 9.15 మెల్లిశై: కె. వీరమణి. 9.30 రేడియో సంగీత సమ్మేళన్ (విజయవాడ వలె).

మద్రాస్—బి

ఉ॥ 7.25 యూనివర్సిటీ ఆఫ్ ఏయిర్ 7.45 ఇంగ్లీషు స్కూలు. ఆర్. వైద్యనాథన్. సా॥ 5.30 పాశ్చాత్య సంగీతం. 6.30 గుండె జబ్బుపుంటి వివరణ—ప్రవచనం: డాక్టర్ ఎ. రామచంద్రరావు. 7.15 ఇంగ్లీషు పాఠం. 8.25 పాశ్చాత్య సంగీతం. 9.15 స్పాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.



విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్ సిగరెట్లు రుచియే ఇండియాలో
అది విశేషంగా అమ్ముటకు కారణం.

CMVS-71-203 TEL